స్థాపితము 1925 రిజిస్ట్రేషన్ నెం. A –92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 31 : : హైదరాబాద్, గురువారం 2-2-1961 : : 4 పేజీలు; 7 నయాపైసలు

101329

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీసంజీవరెడ్డి హితోక్తులు

భోపాల్, ఫిబ్రవరి 1: కాంగ్రెసు వాదులు తోటి కాంగ్రెసు వాదులపై బహిరంగసభల్లోను పత్రికల్లోనూ విమర్శించేట్లయితే వారిపై వెంటనే తగుచర్య తీసుకోడం అవసరమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి మధ్యప్రదేశ్ జిల్లాల కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శుల సమావేశములో ప్రసంగిస్తూ హితవు చెప్పారు. ఏవైనా అన్యాయాలుంటే పార్టీద్వారానే పరిష్కారము చేసుకోవాలిగాని పార్టీని దుయ్యబట్టి విభేదాల్ని వీధికెక్కించరాదనీ క్రమశిక్షణకై ఇది అత్యవసరమనీ కాంగ్రెసు అధ్యక్షులు అన్నట్లు తెలుస్తున్నది.

విద్యార్థులకు పొదుపు పెట్టెల బహూకరణ

హైద్రాబాదు, ఫిబ్రవరి 1: విద్యార్థుల్లో పొదుపు తత్వాన్ని అభివృద్ధి పరిచే ఉద్దేశముతో యీవేళ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలోని జాతీయ పొదుపు ఉద్యమము పెవిలియన్ వద్ద నగరములోని తొమ్మిది మాధ్యమిక పాఠశాలలనుండి ఎంపిక చేయబడిన 64 మంది విద్యార్థులకు "పొదుపు పెట్టెలు" బహూకరించ బడ్డాయి. రాష్ట్రార్థికమంత్రి సతీమణి యీ పెట్టెలను విద్యార్థులకు ఇచ్చారు. పొదుపు ఉద్యమ ప్రాధాన్యాన్ని మంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. హైద్రాబాదు కలెక్టరు, శ్రీరామలింగారెడ్డి (ఎం. ఎల్.ఏ), ఎగ్జిబిషన్ ఉపాధ్యక్షుడు శంకర్జీ, ప్రాంతీయ పొదుపు ఉద్యమాధికారి, వ్యవసాయశాఖ డైరెక్టరు హాజరయ్యారు.

బిహార్ నూతన ముఖ్య మంత్రి

శ్రీ దీప్ నారాయణసిన్హా నియామకం

పాట్నా, ఫిబ్రవరి 1

బిహార్ గవర్నర్ డాక్టర్ జాకిర్ హుసేన్ నేడు ఉదయం రాజభవన్‌లో డాక్టర్ శ్రీకృష్ణ సిన్హా మంత్రి మండలి సభ్యుల సమావేశపరచి దీప్ నారాయణ సిన్హాను ముఖ్య మంత్రిగా నియమించారు.

శ్రీ దీప్ నారాయణసిన్హాచే గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారని గూడ అధికార ప్రకటన తెలుపుతున్నది.

నేడేర్పడిన నూతన మంత్రివర్గము బిహార్ శాసన సభా కాంగ్రెసు పార్టీ మరో నాయకుని ఎన్నుకొనేవరకూ అపద్ధర్మ ప్రభుత్వంగా పని చేస్తుంది. పాతమంత్రివర్గంలోనిఅందరుమంత్రులు 11 మంది ఉపమంత్రులు యీఅపద్ధర్మ ప్రభుత్వంలో కూడా చేర్పబడి ప్రమాణాలు స్వీకరించారు.

'కవితా సంస్థాన్' వార్షికోత్సవం

ప్రముఖుల ప్రసంగాలు

హైద్రాబాద్, ఫిబ్ర 1

కవితా సంస్థాన్ ద్విభాషా మాసపత్రికాద్వితీయవార్షికోత్సవం మొన్న సాయంత్రం సికింద్రాబాదు బూర్గుమహాదేవ్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్షత వహించారు.

అడ్వొకేట్ జనరల్ శ్రీదువ్వూరి వరప్రసాదరాజు చేసిన ప్రసంగంలో ప్రతికా సంపాదకుడు శ్రీ వేదాన్తకవిని అయన రచనను ప్రస్తుతించారు.

తర్వాత శ్రీరాయప్రోలు సుబ్బారావు, డా॥ దివాకర్ల వెంకటావధాని శ్రీ సి హెచ్. అప్పయ్యశాస్త్రి యింకా తదితరులు సభలో ఉపన్యసించారు.

ఈసందర్భంలో ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రవిధాన సభ అధ్యక్షులు డా॥ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతులు శుభాకాంక్షలు పంపారు.

సభ అనంతరం శ్రీ చిత్తరంజన్ బృంద సభ్యులు గానకచేరీ చేశారు.

బాపూజీ వర్ధంతి

న్యూ ఆగాపురాలో

హైద్రాబాదు, ఫిబ్ర 1

గాంధీజీ 13వ వర్ధంత్యుత్సవము అర్యవాచవాలయ సభ్యులు మొన్న న్యూ ఆగాపుర ప్రాంతంలోని వాచవాలయ ఆవరణలో అఫ్‌జల్‌గంజ్ మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చంద్రశాన్ యాదవ్ అధ్యక్షతన జరిపారు. హైద్రాబాదు రాష్ట్ర యువజన కాంగ్రెసు మాజీ సమావేశకర్త శ్రీ జగన్‌దాస్, శ్రీ రాజేంద్ర ప్రసాద్ మిశ్రా యింకా తదితరులు ఉత్సవసభలో ప్రసంగించారు.

బొగ్గులకుంటలో ఊరేగింపు

శ్రీయుతులు జనార్దన్, హరిభజన్ నాయకత్వాన బాపూజీవర్ధంతి మృతవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంలో బొగ్గులకుంటలోని వినోబాజీ మైదానం నుంచి బయలుదేరదీసిన ఊరేగింపు ఆ ప్రాంతంలోని వీధులగుండా సాగింది. ఊరేగింపులో పాల్గొన్నవారు తర్వాత వినోబా పాఠశాలలో జరిగిన ప్రార్థన సమావేశానికి హాజరైనారు.

నాల్గుట్రాఫీలు గెల్చుకొన్న రాష్ట్ర ఎన్. సి.సి. జట్టు

హైద్రాబాద్, ఫిబ్రవరి 1

న్యూఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా నాల్గు అఖిలభారత ట్రాఫీలను గెలుచుకున్న ఆంధ్ర ఎన్. సి. సి. జట్టు రేపు జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో నగరానికి చేరుతున్నది. సికింద్రాబాద్ స్టేషన్‌లో ఈ జట్టుకు ఘనమైన స్వాగతం ఏర్పాటయింది.

ఆంధ్రప్రదేశ్‌లోనివివిధపాఠశాలలు పాఠశాలలనుండి ఎంపికైన 68 మంది ఎన్. సి. సి. కేడెట్లు యీ జట్టులో ఉన్నారు.

ఇంటర్ సర్కిల్ డ్రిల్ పోటీట్రాఫీ, సమయపాలన ట్రాఫీ, లైన్ డ్రెస్సింగ్ పోటీ ట్రాఫీ, ఉత్తమబాలికా కాంటింజెంట్ ట్రాఫీలను ఆంధ్రప్రదేశ్ జట్టు గెలుచుకొంది.

రిపబ్లిక్ డే ఎన్. సి. సి. అఖిలభారత పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టురన్నర్స్‌గా కూడా గెలిచింది.

సమష్టి రిజర్వు పోలీసు

ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని మద్రాసు హోంమంత్రి ప్రకటన

మద్రాస్, ఫిబ్రవరి 1

దక్షిణ మండలంలోని మద్రాసు ఆంధ్ర మయిసూరు కేరళ రాష్ట్రాల కయి సమష్టి రిజర్వు పోలీస్ దళాన్ని ఏర్పరచేవిషయం పరిశీలింపబడుతున్నదని ఈ రాష్ట్రాల పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ యీ ప్రతిపాదనను వివరంగా పరిశీలిస్తున్నారని మద్రాసు శాసనసభలో హోంమంత్రి ఎం. భక్తవత్సలం తెలిపారు.

భిలాయ్ ఉక్కు కర్మాగారం

త్వరలోనే ఉత్పత్తి ప్రారంభం

భిలాయ్, ఫిబ్ర 1

రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి కాకముందే భిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తిని ప్రారంభించ గలదని మూడవ ప్రణాళికాకాలంలోమిలియన్‌టన్నుల ఉక్కు ఉత్పత్తిని అందుకోగలదని తెలుపబడుతున్నది.

మధ్య ప్రదేశ్ గవర్నర్ హెచ్. వి. పటాస్కర్ రేపు మర్చెంట్ మిల్లుకు ప్రారంభోత్సవం చేస్తున్నారు. రెండవ ప్రణాళికా కాలానికై ఉద్దేశింపబడిన ఈ కర్మాగార నిర్మాణపని పూర్తి అయినది. మూడు కొలుములు మూడు కోక్ ఓవెన్ బ్యాటరీలు బై ప్రాడక్టు కర్మాగారాలు నాల్గురోలింగ్ మిల్లులు ఓపెన్ హెర్త్ ఫర్నాస్ సెన్‌లు అన్నీ పని చేయగలవు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు ఫిబ్రవరి 1	
ప్రారంభం	32-15
ముగింపు	32-01

హోటల్ యజమానిపై దౌర్జన్యం

హైద్రాబాదు, ఫిబ్రవరి 1

మొన్న సాయంత్రం ఫలక్‌నుమా ప్రాంతంలోని ఒకహోటల్ యజమాని మీద కొందరు దౌర్జన్యానికి దిగి అతన్ని హింసించారని తెలుస్తున్నది.

వారు జరిపిన ఈ దండయాత్రలో హోటల్‌కు చెందిన కొంత ఆస్తికి నష్టం కలిగిందనీ, దుండగులు పరారయ్యారని చెప్పబడుచున్నది.

దౌర్జన్యానికి సంబంధించిన కేసును కామాటీపురా పోలీసులు రిజిస్టరు చేశారని దుండగుల చాడివల్ల హోటల్ యజమాని స్పృహ తప్పి పడిపోయాడని తర్వాత ఆస్పత్రిలో చేర్పబడ్డాడని భావించబడుచున్నది.

జాతీయ జానపద నృత్యాలు

ప్రధాని నెహ్రూచే బహుమతుల పంపకం

న్యూఢిల్లీ, ఫిబ్ర 1

1961జాతీయ జానపద నృత్యపోటీలలో గెలిచినవారికిట్రోఫీలనురన్నర్స్ అప్ బహుమతులను ప్రధాని నెహ్రూ పంచిపెట్టారు. బిహార్ ఓరాన్ తెగకు చెందిన ట్రూప్ ప్రదర్శించిన కర్మ జదుర అను నృత్యాలకు బహుమతులు ఇవ్వబడినవి. వ్యక్తిగత బహుమతులు గూడా ఇవ్వబడినవి.

రోదసిలోకి పంపబడిన చింపాంజి

సజీవంగా ఆరోగ్యకరంగానే ఉన్నదట

కేప్‌కానవరాల్, ఫిబ్ర 1

నిన్న రాకెట్‌లో విశ్వాంతరాళంలోకి పంపబడిన నాల్గుసంవత్సరాల చింపాంజి (కోతులలో ఒకరకం) సజీవంగానే మంచిస్థితిలోనే ఉన్నదని ఇక్కడి రాకెట్ ప్రయోగకేంద్రం అధికారులు తెలిపారు. ఈ జంతువు ఉంచబడిన రాకెట్ కిందపడి నిర్ణీత ప్రదేశానికి 130 మైళ్ళు అవల దొరకినది.

సిలోన్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

ప్రతిపక్షాలచే ప్రతిపాదన

కొలంబో, ఫిబ్రవరి 1

లంచగొండులుగా నిరూపింపబడిన సభ్యులపౌరహక్కుల రద్దుచేయడంలో సిలోన్ ప్రభుత్వము విఫలమైనదని సిలోన్ పార్లమెంటులోని వాల్గు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించుటకు నోటీసు ఇచ్చాయి.

పార్లమెంటు లంచగొండి వేరాల విచారణకై ఒక కమిషన్‌ను ఏర్పరచగా అది విచారణ జరిపి ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఇట్టివనికి పాల్పడినటుల తేల్చినది. ఈముగ్గురిలోఇద్దరు ప్రభుత్వ పక్షానికి చెందినవారు; వారు ఈకమిషన్ నివేదిక ప్రచురణతోనే తమ స్థానాలకు రాజీనామాఇచ్చారు

ప్రభుత్వం ఈసభ్యులపై తేలిన ఆరోపణల విచారణను సుప్రీంకోర్టుకు నివేదించగలదని ప్రకటించగా ప్రతిపక్షాలు అట్టిఅవసరంఏమీలేదని వారు చేసిన పనులు నిరూపితమైనాయని వాదిస్తున్నాయి. పార్లమెంటేతరులపై చర్య తీసుకోవాలని కోరుతున్నాయి. ప్రభుత్వంపై ప్రతిపాదింపబడిన ఈఅవిశ్వాసతీర్మానంపై యునైటెడ్ నేషనల్ పార్టీయొక్క డడ్లీసేనానాయకే మహాజన ఎక్సాత్ పెరమునకుచెందిన ఫిలిప్ గుణవర్ధ నెలంకా ప్రజాతంత్రవాది పక్షానికిచెందిన డబ్ల్యు. దహనాయకె జాతిక విముక్తి పెరమున పార్టీకి చెందిన కె. ఎం. పి. రాజరత్నె సంతకాలున్నాయి.

ఈతీర్మానం ఎప్పుడు చర్చకురాగలదో ఇంకా తేదీనిర్ణయం కాలేదు.

మన్నన్నూర్ ప్రిఎక్స్‌టెన్షన్ బ్లాక్

వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, ఫిబ్ర 1

భారతదేశం బ్రిటిష్ ప్రభుత్వం పెత్తనంచలాయించిన కారణాన దేశపు ఆర్థిక పంపదలకు విఘాతమేర్పడిందని, తర్వాత స్వతంత్ర భారతలో యిప్పుడు పేదరికాన్ని తొలగించేందుకు కృషి జరుగుతోందని రాష్ట్ర వ్యవసాయ కార్మికశాఖల మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి మొన్న మన్నన్నూర్‌లో పేర్కొన్నారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మొన్న మన్నన్నూర్ ప్రిఎక్స్‌టెన్షన్ బ్లాక్‌కు ప్రారంభోత్సవం చేస్తూ యింకా యిలా ప్రసంగించారు. గురుతరమైన బాధ్యతతో యీ కృషి ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందేందుకు కొంత వ్యవధి తీసుకొంటుందని చెప్పి వ్యవసాయ వృత్తిదేశంలో ఒక భారీ పరిశ్రమలాంటిదన్నది దినిలో నిమగ్నులైవున్నవారంతా గమనించి వ్యవసాయోత్పత్తిని పెంపుచేయడానికి శ్రద్ధతీసుకొని కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ వృత్తినవలంబించినవారు తమ కుటుంబంతో పాటు వారువున్న పంచాయతీయొక్క ఆదాయం వృద్ధి పొందడానికి వీలుగా ఒక పరిశ్రమికను రూపొందించుకోవాలని, అది ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవడానికి ఒక సాధనగా వుండగలదని వ్యవసాయ మంత్రి సభికులకు సలహా యిచ్చారు.

ఆంధ్ర విశ్వసాహితి సంప్రదింపుల సంఘం

హైద్రాబాదు, ఫిబ్ర 1

తెలుగు గ్రంథాన్ని ఆంగ్లలోకి తర్జుమాచేసే కృషిని నిర్వహించదలిచిన ఆంధ్ర విశ్వసాహితికి యీరోజున సంప్రదింపుల సంఘం ఏర్పాటైంది.

శ్రీయుతులు బుర్రా వెంకట సుబ్రహ్మణ్యం, రాయప్రోలు శ్రీనివాస్, కె. ఎస్. సుబ్రహ్మణ్యం, పి. సూర్యనారాయణ మూర్తి (రాజమండ్రి), అబ్బూరి రామకృష్ణరావు (వాల్తేరు) సోమంచియజ్ఞన్న శాస్త్రి (బొంబాయి)

కాంగోపై యు.ఎన్. విధానం

మార్పు సంభవమా?

న్యూయార్క్, ఫిబ్రవరి 1

కాంగోసమస్యపై అమెరికాఇవ్వటివరకు అనుసరిస్తున్న విధానములో ప్రధానమైన మార్పు సంభవమని భావింపబడుచున్నది.

కాంగోలో పార్లమెంటును సమావేశ పరచడానికి లుముంబా విడుదలకు దోహదగారిశాన్నడి ప్రభుత్వ విధానం మారగలదని కొన్ని వర్గాలు సూచిస్తున్నాయి.

శ్రీకృష్ణసిన్హాచితాభస్మం

మాంఘీర్ వద్ద గంగలో నిమజ్జనం

మాంఘీర్, ఫిబ్ర 1

నిన్న పాట్నాలో చనిపోయిన బిహార్ ముఖ్యమంత్రి శ్రీ కృష్ణసిన్హా అంత్యక్రియలు నిన్న నేజరుపబడి చితాభస్మం యీవేళ ఆయన స్వస్థలమైన మాంఘీర్‌కు తేబడింది. ఆ చితాభస్మం ఊరేగింపుగా యీవేళగంగలో నిమగ్నీకరించబడింది.

నాటో కార్యదర్శి స్పాక్ రాజీనామా

15 మిత్ర రాజ్యాలచే ఆమోదం

ప్యారిస్, ఫిబ్రవరి 1

ఉత్తరఅట్లాంటిక్ కూటమి ఉన్నత కార్యదర్శి స్థానానికి పాల్ హెన్రీ స్పాక్ రాజీనామా చేశాడు. ఆరాజీనామాను నాటోలోని 15 మిత్ర రాజ్యాలూ ఆమోదించాయని నేడు ప్రకటింపబడింది.

'శాంతామేరియా సాహసగాథ' రెసిఫే రేవులో పరిసమాప్తి

విప్లవ వాదులందరకూ బ్రాజిల్ రక్షణ

రియోడిజనేరియో, ఫిబ్రవరి 1

పోర్చుగీసు విప్లవకారుల అధీనంలో ఉండి గత పది దినాలుగా సముద్రయానంలోనే గడుపుతూ 600 మంది ప్రయాణీకులతో ఏరేవూ చేరకుండా ఉన్న శాంతామేరియా నౌక నిన్న అమెరికా అధికారి స్మిత్ సమాలోచనల ఫలితంగా యీవేళ బ్రాజిల్‌లోని రెసిఫే రేవు చేరుకుంది.

ఈ నౌకను స్వాధీన పరుచుకొన్న పోర్చుగీస్ విప్లవకారుడు కెప్టెన్ గాల్వావ్‌కు తదితరులకు బ్రాజిల్‌లో రక్షణ ఇవ్వడానికి నిర్ణయిస్తూ బ్రాజిల్ నూతనాధ్యక్షుడు క్వాడ్రోస్ నేడు ప్రకటించాడు. బ్రాజిల్ రక్షణ కోరినవారందరికీ రాజ్యాంగపు హక్కునువినియోగించి రక్షణ కల్పిస్తానని గాల్వాల్‌కు క్వాడ్రోస్ నేటి ఉదయం తంతి పంపాడు. శాంతామేరియా నౌక ఆ విమ్మట నేటి మధ్యాహ్నం 1201 (జి. ఎం. టి.) లకు రెసిఫే రేవు చేరింది.

పోర్చుగీసు ప్రభుత్వంచే దేశబహిష్కృతుడైన జనరల్ డెలిగాడో ఈవేళ రెసిఫే చేరాడు. కాసి ఆతడు తర్వాత బస చేసిన చోట కనిపించలేదు. బహుశాశాంతామేరియా నౌకలోకి ప్రవేశించాడని భావిస్తున్నారు.

శాంతామేరియానుండి ప్రయాణీకులు రెసిఫే రేవులో దిగారు.

శాంతామేరియాలో ప్రయాణీకులుగా ఉన్నట్లు నటించిన 70 మంది జనవరి 22న ఆనౌకను డచ్ వెస్టిండీస్‌లోని క్యూరాకాన్‌నుండి బయలుదేరిన విమ్మటస్వాధీనపరచుకున్నారు. ఇటీవలి చరిత్రలో ఇటువంటి సముద్రయాన సాహసగాథ విని ఉండలేదు.

డెలిగాడో అధ్యక్షతనగల అంతర్జాతీయ స్వతంత్రుల జంటా ఆధ్వర్యాన తాను నౌకను స్వాధీన పరుచుకున్నానని కెప్టెన్ గాల్వాన్ ప్రకటించి ఉన్నాడు. ఈ సాహస సంఘటనలో ఒక ఆఫీసర్ చనిపోయాడు, పలువురు వానికులు గాయపడ్డారు.

స్వతంత్ర రిపబ్లిక్‌గా రువాండా ప్రకటన

అక్రమనునిరాజు వ్యాఖ్య: సమితినుండి విశదీకరణకై

ఇండియాలేఖ

న్యూయార్క్, ఫిబ్ర 1

గత శనివారంనాడు బెల్జియం పరిపాలనలో ఉన్న సమితి ధర్మకర్తృత్వ ప్రాంతం రువాండ - ఉరుండిలోని రువాండాభాగం స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించుకున్నందున ఆ పరిస్థితులను విశదీకరించాల్సిందిగా ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు ఎఫ్. హెచ్. బోలాండ్‌కుఇండియా, బర్మా, ఐక్య అరబ్ రిపబ్లిక్, రష్యాలు ఒక లేఖ వాశాయి.

మార్చి 7న సమితి సమావేశమైనప్పుడు యీ రువాండా-వురుండి భవిష్యత్తునుగురించి ఆలోచించవలసి ఉన్నదికూడా. సమితి-బెల్జియంలమధ్య ఏర్పాటై 1946 లో ఐక్యరాజ్య సమితిచే ఆమోదింపబడి ధర్మకర్తృత్వ ఒప్పందం ప్రకారం రువాండా-ఉరుండి విడివిడిగా వ్యవహరించే వీలు లేదు, స్వాతంత్ర్యమైనా ఒకే యూనిట్‌గా ప్రకటించబడాలి.

రువాండారాజు బ్రస్సెల్సు నుండి నేడొక ప్రకటనచేస్తూ రువాండా ప్రకటించిన స్వాతంత్ర్యం అక్రమమైనదనీ, అర్థరహితమైనదనీ, అస్తిత్వరహితమైనదనీ తెలిపాడు. ఈనెలలో జరుగవలిసి ఉన్న ఎన్నికల్ని బెల్జియం వాయిదా వేసినందున యీసంఘటన సంభవించినట్లు రాజు ప్రకటనలో ఉంది.

సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేట్ పెవిలియన్

ఎగ్జిబిషన్‌లో లఘుపరిశ్రమల మంత్రి సందర్శన

హైద్రాబాద్, ఫిబ్ర 1

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేటి సాయంత్రము సనత్‌నగర్ పారిశ్రామిక వాడలోని పరిశ్రమలదార్లు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఏర్పాటు చేసిన పెవిలియన్ నుతిలకించారు. స్టాల్స్‌వద్ద ప్రదర్శనానికి వుంచబడ్డ వస్తువులను ఆసక్తితో ఆయనగమనించి పరిశ్రమలదార్లను ప్రోత్సహించారు.

తర్వాత ఎగ్జిబిషన్ క్లబ్‌లో మంత్రిగౌరవార్థం జరిగిన అల్పాహార విందులో శ్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ సనత్‌నగర్‌లోని పారిశ్రామికవాడ దేశంలో వున్న పెద్దవాటిలో ఒకటని పేర్కొంటూ యీమాటనే డిసెంబర్ నెలలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికూడా చెప్పటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము పరిశ్రమలను అభివృద్ధి చేయాలనేంకల్పంతో వీలైన ప్రతిచోటా పారిశ్రామిక వాడలను నెలకొల్ప దలుస్తున్నదనీ అవి సహకార పద్ధతులలో నెలకొల్పాలన్న అభిప్రాయంలోవున్నదనీ, జంటనగరాలలోనే మరికొన్ని ప్రాంతాలలో సనత్‌నగర్‌లో యేర్పాటుచేసిన వాడ మాదిరివి స్థాపించాలనీ అవి స్వయం సహాయక వ్యవస్థలుగా రూపొందించాలనీ ఉద్దేశ్యంలో వున్నదనీ ఆయన తెలిపారు. జంటనగరాలు, విజయవాడలకు చెందిన పత్రికా విలేఖరులను సనత్‌నగర్ పారిశ్రామిక వాడకు పిలిపించి యిక్కడ సాగుతున్న పారిశ్రామిక కృషిని వివరించటం అవసరమని దానివల్ల యిక్కడ తయారయ్యే వస్తు సామగ్రికి సంబంధించిన భోగట్టా వెలుగులోకి రావడానికి మార్గమేర్పడుతుందని శ్రీ కొండాలక్ష్మణ్ భావించారు.

ముడిపదార్థాల సరఫరాగురించి ప్రస్తావిస్తూ యీ సమస్య అనతికాలంలోనే పరిష్కారంకావడానికి అందరూ కృషిచేసేపక్షంలో బహు స్వల్ప విషయంగా కనపడగలదన్న భావాన్ని వ్యక్తంచేశారు. ప్రధాని శ్రీ నెహ్రూ దృష్టిలో గ్రామీణప్రాంతాలకు అందుబాటులోవుండే స్వయం సహాయక పారిశ్రామికవాడలు నిర్మించటంవల్ల దేశం త్వరలో కోలుకోగలదన్న విశ్వాసం కలదనీ, ఆ ప్రకారమే యీ రాష్ట్ర ప్రభుత్వం శక్త్యనుసారంగా కృషిచేయ నిశ్చయించి తగిన చర్యలు తీసుకొంటున్నదనీ లఘు పరిశ్రమల మంత్రి వివరించారు.

కృష్ణా-గోదావరీ నదీ జలాల వివాదం

మైసూరు మంత్రులతో కేంద్ర మంత్రుల చర్చలు

బెంగుళూరు, ఫిబ్ర 1

కృష్ణా-గోదావరీ నదీజలాల వివాదాన్నిగురించి రేపు, ఎల్లుండి మైసూరులో కేంద్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వాలమధ్య మంత్రుల స్థాయిలో చర్చలు జరుగుతాయి.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం, డిప్యూటీ మంత్రి డైసుభలాల్ హతీ, కార్యదర్శి నన్ దేవులు మైసూరుమంత్రులతో చర్చలు సాగిస్తారు.

6 గ్రామాలకు విద్యుచ్ఛక్తి

హైద్రాబాదు, ఫిబ్ర 1

విశాఖపట్నం, గుంటూరు, తూర్పు గోదావరి, కర్నూలు జిల్లాల్లోని ఆరు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి నిమిత్తం రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు రు. 797760 లు మంజూరుచేసింది.

ఆహార ఇన్‌స్పెక్టర్లుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు

హైద్రాబాదు, ఫిబ్ర 1

ఆహార కల్తీ నిరోధక చట్టపు 9 సెక్షన్ నిమిత్తం గ్రేటర్ హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోను తెలంగాణ ప్రాంతంలోను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు - ఆహార ఇన్‌స్పెక్టర్లుగా నియమింపబడ్డారు.

ఆస్ట్రేలియా-వెస్టిండీస్ క్రికెట్ టెస్ట్ డ్రా

అడెలైడ్, ఫిబ్రవరి 1

ఆస్ట్రేలియా-వెస్టుఇండీస్‌జట్లమధ్య జరిగిన నాల్గవక్రికెట్ టెస్టుఆటఇక్కడ నేడు డ్రా అయింది.

తుదిస్కోరు ఇది: వెస్టిండీస్‌జట్టు ఆరు వికెట్ల నష్టానికి 393, 482 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. ఆస్ట్రేలియా జట్టు 9 వికెట్ల నష్టానికి 333, 373 పరుగులు.

నిజాం ధర్మనిధి దుర్వినియోగం?

నగర కమ్యూనిష్టు కౌన్సిల్ ఆరోపణ: కార్పొరేషను వ్యవహారాలపై కూడా పలు తీర్మానాలు

హైద్రాబాద్, ఫిబ్ర 1

32కోట్ల విలువఉన్న నిజాంధర్మనిధి సరిగా నిర్వహింపబడడం లేదని ఆరోపిస్తూ వయోవృద్ధుడైన నిజాం దాని సక్రమనిర్వహణ పట్ల శ్రద్ధ చూపజాలక పోతున్నందున ధర్మనిధిని కోర్టాఫ్ వార్డ్సు స్వాధీనం చేసుకోవాలని కోరుతూ నగర కమ్యూనిస్టు కౌన్సిల్ ఒక తీర్మానం చేసింది.

కమ్యూనిస్టు ఎం.పి. రాజబహద్దర్ గౌడ్ నేడు విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ దొంగపేర్లతో నిజాం ధర్మనిధినుండి డబ్బు తీసుకొని స్వాహా చేస్తున్నారనీ అది సరిగా నిర్వహించబడడం లేదన్నది అందరెరింగిన విషయమేనని అన్నారు.

నగర కమ్యూనిస్టుకౌన్సిల్ మూడు దినాల సమావేశం నిన్నటితో ముగిసింది, జనాభాలెక్కల సేకరణ సమయంలో భాషావాద మైనార్టీలు తమ మాతృభాష ఉర్దూఅయితే ఆ విషయాన్ని ఖండితంగా చెప్పవలసిందని కోరుతూ నగర కమ్యూనిస్టు కౌన్సిల్ ప్రకటన చేసింది.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దళితవారి పన్నుల వర్ధతిని ప్రవేశ పెట్టాలని కోరుతూ కూడా తీర్మానించబడింది. పన్నులఅసెస్మెంటు పూర్తిగా తిరిగి జరిపించబడాలనీ, రు 100కు లోపు అద్దెలువస్తున్నఇళ్లకు పన్నులు ఉండరాదనీ కూడా నగర కమ్యూనిస్టు కౌన్సిల్ తీర్మానంలో పేర్కొన్నది. రాష్ట్రప్రభుత్వం పటాన్‌చెరువు కార్పొరేషన్‌కు ఇచ్చే 21 లక్షల గ్రాంటును యీసారి ఉపసంహరించుకోడంపట్లకూడా విమర్శిస్తూ తీర్మానం చేయబడింది. డొమినియన్ కేడర్ సర్వీసు నిమిత్తమని ప్రభుత్వం వసూలు చేస్తున్న 12న్నరశాతం కార్పొరేషన్ ఆదాయం పూర్తిగా అందుకు ఖర్చు కాదనీ ఆఖర్చు అంత మొత్తం ఉండదనికూడా పేర్కొన్నారు.

1945 నుండి మున్సిపల్ సిబ్బంది పెంచబడలేదంటూ ఆరోగ్య విభాగపు సిబ్బందిలో 5 శాతం పెంచాలనీ పన్నుల వసూళ్ళ సిబ్బందిని అప్‌గ్రేడ్ చెయ్యాలనీ నేడు విలేఖరుల గోష్ఠిలో శ్రీ రాజబహద్దర్ గౌడ్ కోరారు.

కార్పొరేషన్‌లో అవినీతిలంచగొండితనాల్ని పేర్కొని ఆయన పరిపాలన పంస్కరణలను సూచించేందుకు కౌన్సిలర్లు, నిపుణులతో కమిటీ వేయబడాలని అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో పరిశ్రమల సామర్థ్యపట్ల కేంద్రం శీతకన్ను గురించి, కోక్ ఉక్కు కేటాయింపుల బాలీచాలని స్థితినిగురించి పాత హైద్రాబాద్ ప్రాంతంలో పారిశ్రామిక ఎస్టేట్ ఆవశ్యకత గురించీ కూడా నగర కమ్యూనిస్టుకౌన్సిల్ తీర్మానాలు చేసింది.

మెదక్ కమ్యూనిస్టు ప్రముఖులు కేవల్ కిషన్, లక్ష్మయ్యల మృతిపట్ల సంతాప తీర్మానం కావించబడింది.

కుటుంబ నియంత్రణ సభ

హైద్రాబాదు, ఫిబ్ర 1

అఖిలభారత కుటుంబ నియంత్రణ నాల్గవ మహాసభ సందర్భంలో నిన్న మధ్యాహ్నం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ డైరెక్టర్ కల్నల్ బి. ఎన్. రైనా అధ్యక్షతన జూబిలీ హాలులో సేవాకృషి అనేఅంశాలపైచర్చలు జరిగాయి.

రాష్ట్ర వైద్యశాఖాధికారి మేజర్ కె. ఎన్. రావు, డా. ఎర్నెస్టింగ్, డా. సి. చంద్రశేఖరన్, డా. కాథరిన్ కుడార్ చర్చలలో పాల్గొన్నారు.

దర్శించండి!

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము, హైద్రాబాదు

ఫల పుష్ప ప్రదర్శనం, రాష్ట్ర పైరుపంటల పోటీ

నేడు సా॥ 6-00 గం॥ బహుమతి ప్రదానము

రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు

గౌ॥ శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగారిచే

బహుమతులు సంగబడును.

రేపు స్త్రీలరోజు

రాకెట్ బ్రాండ్

మేలైన

బిస్కట్లకు

మైదా

(బిస్కట్ పిండి)

SABA.

ఎలిజబెత్ రాణి ప్రయాణం

పాకిస్తాన్‌లో పక్షంరోజులపాటు

అహ్మదాబాద్, ఫిబ్రవరి 1

నేటి ఉదయం 10-30 నిముషాలకు బి.ఓ.ఎ.సి. విమానంలో బ్రిటిష్‌రాణి ఎలిజబెత్, ఆమె భర్త ఎడింబరో కరాచికి వెళ్ళిపోయారు. పక్షంరోజులు పాకిస్తాన్‌లోగడిపిన తర్వాత వీరు 16 వ తేదీన భారతదేశానికి వచ్చి రెండు వారాలపాటు వివిధ ప్రదేశాల దర్శిస్తారు.

గవర్నర్ ఉత్తర్వులు

ఆయుర్వేదీయుల విషయంలో

హైదరాబాద్, ఫిబ్రవరి 1

భాగ్యనగర్‌లోని ఆయుర్వేద పోస్టు గ్రాడ్యుయేట్ ట్రైనింగ్ సెంటర్‌చే యివ్వబడ్డ డిప్లొమాను గుర్తిస్తూ హైదరాబాదులోని ఆయుర్వేద బోర్డు "ఎ" తరగతి క్రింద యీ వైద్య డిప్లొమా పొందినవారి పేర్లను నమోదు (రిజిష్టర్) చేయించుకొనుటకు అర్హత కలిగి వున్నారని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉత్తర్వులిచ్చారు.

వచ్చే అక్టోబరు 18 నుంచి ఆంధ్ర ఆయుర్వేద, హోమియో వైద్యుల రిజిస్ట్రేషన్ చట్టం (దానిలోని 5 వ అధ్యాయంలో పేర్కొన్న అంశాల దృష్ట్యా) అమలులోకి వస్తుందని రాష్ట్ర గవర్నర్ పై తేదీ నిర్ణయిస్తూ ఉత్తర్వు లిచ్చారు.

తెలంగాణాలో మద్యపాన నిషేధ ప్రచారము

హైదరాబాదు, ఫిబ్రవరి 1

ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి పక్షాన శ్రీ సాధు సుబ్రహ్మణ్యం భూదాన కన్వీనర్, శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగార్లు సర్వోదయ సిద్ధాంతముల ప్రచారముకు, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల పర్యటనకు వెళ్ళిరి. మెదక్ జిల్లా మాపాన్‌గ్రామంలో 25-1-61 నాడు రాత్రి 8 గంటలకు శ్రీ వి. వెంకటనర్సింహాచారి యం. యల్. సి. (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి) వారి అధ్యక్షతను బహిరంగసభ ఏర్పాటు చేయబడినది. సభలో శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ, అహింసాయుతంగా భారత స్వాతంత్ర్య సముపార్జనాక్రమాన్ని మరియు గాంధీజీ చూపించిన నిర్మాణ కార్యక్రమాలతో, అస్పృశ్యతా నివారణ, ఖాదీఉద్యమము, మద్యపానని షేధము యొక్క ప్రాముఖ్యమును వివరించిరి తంబాయతీ రాజ్యము యేర్పడిన తరువాత మనప్రదేశములోనయినా మహాత్ముడు చెప్పిన విషయములు, ఆచరణలో పెట్టి నిర్వహించే బాధ్యత గ్రామ ప్రజలపైననే యున్నదనిరి. రాజ్యానికి ప్రాణముటుట, దేశానికిప్రాణము గ్రామమని చెప్పుతూ ఓటు విలువను గ్రహించి దానిని వినియోగించవలెననిరి. తెలంగాణంలో కల్లు, సారా త్రాగుడు విపరీతముగా కనబడుచున్నదని, త్రాగుడుమూలముగా ఓటు విలువ తెలియదుగదా, దినదినానికి యీ దురలవాట్లకు లోనై ఆరోగ్యమును చెరుపుకుంటూ బిడతనానికి లోనవుతున్నారని అందుకు యీ మద్యపానమనే బకాసుర వధ కానంతవరకు యీప్రాంతానికి ముక్తి లేదని, తెలంగాణా విమోచనకు పూనుకోవడములో వెన్కంజవేయరాదనిరి. సభలోనుంచి కొందరు ప్రజలు లేచి గవర్నమెంటు కల్లు తీసివేసిన బాగుంటుందని, మాకు డబ్బుకూడా అడాకాగలదని అప్పుడు మానగలమని చెప్పుకొనిరి. మా గ్రామంలో వ్యవసాయకులాలబాధలు విపరీతంగా ఉన్నవని, పక్రమంగా పాలేర్లకు జీతాలివ్వడములేదని చెప్పుకొనిరి. స్థానికప్రముఖులు శ్రీ గోపాల్ రెడ్డిగారు లేచి సభలో అల్లర్లు చేయవద్దని మద్యపాన నిషేధముకొరకు రజాకార్ల కాలము నుంచి నైజాంప్రభుత్వం యున్నప్పటి నుండి తీసివేయవలయునని ఎక్కువ ప్రచారం చేసియుంటిమని అందుకు దీని వల్ల ఛాలనష్టము ప్రజలకు కలుగుచున్నదని, అందుకు తొందరగా మన ప్రభుత్వము నిషేధము ప్రవేశపెట్టవలయునని కోరిరి. మరియు నైజాం ప్రభుత్వము యుండగా ప్రభుత్వ అధికారులు, ఆమాయికులైన చాలమంది ప్రజలను, భయపెట్టి అన్యాయంగా ఎట్టిగా బెట్టిచాకిరి చేయించుకొనుచుండిరని, అదిచాల చెడ్డతనమని అప్పుడు నేను ప్రభుత్వంతోకొట్లాడి ఎట్టి బందు చేయించియుంటిననిరి. అట్లుచేయించుకొనుట తప్పని ఖానూను ఉన్న కప్పిపుచ్చిరి. అందుకు నిజమే అని ప్రజలు ఒప్పుకొనిరి. అందుకు ప్రజలు అంతా "దీక్ష"వహించిన తొందరలోనే మద్యపానం తీసివేయుటకు ఎంతో కాలం పట్టదని చెప్పిరి. తరువాత శ్రీ యం. సూర్యారావుగారి వందన సమర్పణతో సభ ముగించబడినది.

శార్వరి నం॥ మాఘ బ॥ విదియ
తె. 5-11 ముఖ రా 2-39
సం. శ. 1-14 మొ: 3-1 వరకు
(శాలివాహన శకము: 18-11-1882)
2-2-1961 గురువారము

"శీలంబు మైత్రి కరుణ
యలో లుపభావము
తితిక్ష లోనగు మునిలో
కాలంబనీయ సద్గుణజాలం
బు దమంబు రూప సంపద
యధిపా."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 2
గురువారము

భారత స్వాతంత్ర్యోద్యమచరిత్ర

ఈసారి రిపబ్లిక్ ఉత్సవాలసందర్భమున క్రొత్త ఢిల్లీలో భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర ప్రథమ సంపుటమును రాష్ట్రపతి శ్రీ రాజేంద్రబాబుకును, ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకును సమర్పించుట జరిగిన వార్త పత్రికా పాఠకులు గమనించియేయుందురు. ఈ సంపుటము ప్రభుత్వ ప్రోత్సాహముతో సిద్ధముచేయబడినది. దీనికిప్రధాన సంపాదకులు సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు, విద్వాంసులైన డాక్టర్ తారాచంద్ గారు. ఈ విధముగా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచన జరుగుచుండుట మిక్కిలి సంతోషకరమైన సంగతి. ఇంకను రెండు సంపుటాలు ప్రకటితము కావలసియున్నవి. మొదటి సంపుటము ప్రకటించుటకు సుమారు రెండు సంవత్సరాలు పట్టినవి. కడమ రెండు సంపుటాలను సాధ్యమైనంత త్వరలో ప్రకటించుటజరుగగలదని ఆశించుచున్నాము.

భారత దేశములో విదేశ పరిపాలనను అంతమొందించి, స్వరాజ్యమును స్థాపించుటకు జరిగిన కృషి యీ చరిత్రలో వివరించబడినది. ఈ కృషికి సుమారు రెండునూర్ల సంవత్సరాల శ్రమ పట్టినది. విదేశీయులైన ఇంగ్లీషువారి పరిపాలనను భారతప్రజలు సర్వదా వ్యతిరేకించి యుండిరి. దేశ విమోచనము కొరకు రెండు శతాబ్దాలకుపైగా సాగిన యీ ఉద్యమమును మూడు ఘట్టాలుగా విభజించుట జరిగినది. ఈ మూడు ఘట్టాలలో మొదటి ఘట్టమును గూర్చి రిపబ్లిక్ దినోత్సవము నాడు ప్రకటితమైన యీ గ్రంథము వివరించుచున్నది. ఇందులో 1856 సంవత్సరము వరకు జరిగిన సంఘటనలు చిత్రించబడినవి. అనగా 1857 సంవత్సరమున ఇంగ్లీషు ప్రభుత్వానికి వ్యతిరేకముగా భారీయెత్తున జరిగిన తిరుగుబాటు వరకు నడిచిన చరిత్ర యంతయును యీగ్రంథములో క్రోడీకరించబడినది. 1857 సంవత్సరమున జరిగిన తిరుగుబాటు సాధారణమైనదికాదు. ఇంగ్లీషువారు దీనిని సిపాయీల తిరుగుబాటని యీసడించినప్పటికిని, నిజానికి దీనిని భారత ప్రజలు గావించిన స్వతంత్ర సంగ్రామమని చెప్పవలసియున్నది. 1857 నుండి 1906 సంవత్సరము వరకు మనస్వాతంత్ర్యోద్యమచరిత్రలో రెండవ ఘట్టము. మొదటి రెండు ఘట్టాలలో హింసాయుతమైన ఉద్యమాలు వ్యాపించి, స్వాతంత్ర్యము కొరకు పోరాడినవి. మూడవ ఘట్టము 1906 లో ప్రారంభమై 1947 సంవత్సరములో పూర్తియగుచున్నది. ఈ మూడవ ఘట్టములో కాంగ్రెసు సమస్త భారత దేశీయుల స్వాతంత్ర్య కాంక్షలకు ప్రాతినిధ్యమువహించు జాతీయ సంస్థగారూపొందినది ఈజాతీయ సంస్థకు గాంధీజీ నాయకత్వ భాగ్యము లభించినది. సత్యము, అహింసలను సాధనాలుగా స్వీకరించి యీ ఘట్టములో జాతీయోద్యమమును నిర్వహించి, స్వాతంత్ర్యము సంపాదించుట జరిగినది. ఈ రెండుఘట్టాల చరిత్రలను గూడ సమగ్రముగా సిద్ధము చేయవలసిన ఆవశ్యకత కలదు.

మొదటి సంపుటమును స్వీకరించుచు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇందులోని విషయాలను తేలిక భాషలో సంగ్రహముగా వివరించు గ్రంథము నొకదానిని సిద్ధము చేయవలెనని కోరియున్నారు. నేటి విద్యార్థులకు, యువకులకు యీవిధమైన గ్రంథము మిక్కిలి ఉపయోగకరముగా ఉండగలదు. అందుచేత సరళశైలిలో సంగ్రహ చరిత్రను సిద్ధము గావించి, అన్ని దేశీయ భాషలలో ప్రకటించుటమిక్కిలి అవసరము. ఈ పని సాధ్యమైనంత త్వరలో జరుగగలదని ఆశించుచున్నాము. నేటి విద్యార్థులకు భారతస్వాతంత్ర్యోద్యమచరిత్ర అవశ్యపఠనీయమను సత్యము నిర్వివాదాస్పదమైనది.

భారతదేశ చరిత్రగ్రంథాలను విదేశీయులు తప్పుల తడకలుగా రూపొందించినారు. ఈగ్రంథాలే యిటీవలి వరకు మన విద్యార్థులు పఠించుట జరిగినది. ఈ లోపమును పూర్తిగా నివారించవలెననినచో దేశ స్వాతంత్ర్య చరిత్ర సమగ్రముగా ప్రకటించవలసి యుండును. వివిధ రాష్ట్రాలలోని స్వాతంత్ర్యోద్యమాల వివరాలను సేకరించి, ప్రకటించి వానిని ఆధారముగా తీసికొని భారత దేశ చరిత్రను రచించవలసి యుండును. పూర్వపు హైదరాబాదు రాష్ట్రములో యిందుకొరకొక ప్రత్యేక సంఘమునియమించబడి మొదటి రెండు ఘట్టాలకు సంబంధించిన సంపుటాలను రెండింటిని సిద్ధము చేయించి ప్రకటించుట జరిగినది. ఆంధ్రప్రదేశ్ యేర్పాటు జరిగిన తరువాత యీ సంఘము పునర్నిర్మాణము చేయబడి, దానికి స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచనా బాధ్యతను అప్పగించుట జరిగినది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన స్వాతంత్ర్యోద్యమ చరిత్ర సమగ్రముగా ప్రకటితము కాగలదని విశ్వసించుచున్నాము.

మద్రాసు రాష్ట్రం పేరు మార్చాలన్న ఉద్యమం

83 మంది వాలంటీర్ల అరెస్టు

మద్రాస్, ఫిబ్రవరి 1

మద్రాస్ రాష్ట్రానికి తమిళనాడు అని పేరు పెట్టాలనే డిమాండును బలపరుస్తూ మద్రాస్ సెక్రెటేరియట్ ముందు తమిళ అరసు కజగమ్ జరుపుతున్న ప్రదర్శనల సందర్భంగా నేటి ఉదయం 83 వాలంటీర్ల సోలీసులు తమ అదుపులోనికి తీసుకున్నారు.

నేడు అసెంబ్లీ సమావేశానికి ప్రతిపక్షాలు ఏవీ హాజరుకాలేదు. కజగమ్ ఉద్యమాన్ని ప్రారంభించి నేటికి 3 వ రోజు. నేటితో అసెంబ్లీ సమావేశం ముగుస్తుంది కావున కజగం వాలంటీర్లు కలక్టొరేట్ ముందు ప్రదర్శనలజరుపుతారు.

కమ్యూనిస్టు వ్యవసాయ విధాన వైఫల్యం

చైనా. రష్యాలలో ఈ యేటి పరిస్థితుల అంతరార్థం

వియన్నా, ఫిబ్రవరి 1

సోవియట్ రష్యా, కమ్యూనిస్టు చైనాలలో పంటలు బాగా దెబ్బతిన్నట్టు అంగీకరిస్తూ గత కొలది రోజుల్లో మాస్కో పీపింగుల నుంచి ప్రసంగాలు, ప్రకటనల పరంపరలు వెలువడినాయి.

ఇందులో కొత్తేమీ లేదు. అయితే రెండు దేశాలలో ఒకేపాటి ఇట్లా జరగటం, ఇద్దరూ అంగీకరించటం ఇందలి విశేషం.

దీనివిబట్టి 1960 లో కమ్యూనిస్టు వ్యవసాయ విధానాలకు పెద్ద దెబ్బ తగిలినట్లయింది.

సోవియట్, చైనా కమ్యూనిస్టు పార్టీల కేంద్ర సంఘాలలో జరిగిన చర్చల సారాంశం ఇట్లా ఉన్నది:

బాల్టిక్ సముద్రం మొదలు చైనాల సముద్రం వరకూ గల అన్ని వ్యవసాయ క్షేత్రాలలోనూ గోధుమ, జొన్న, వరి చిలకడ దుంప పంటలు బాగా దెబ్బతిన్నాయి. వత్తువుల పెంపకం పాడి పరిశ్రమ దయనీయ స్థితిలో ఉన్నది.

రష్యా, కమ్యూనిస్టు చైనా జనాభా 80 కోట్ల మందిలో అనేక మంది తిండి కరువుకు గురైనారు. వ్యవసాయోత్పత్తులలో అనుకున్న అంచనాలు సాధించలేక పోయినట్లు పార్టీ ప్రకటనలు వెల్లడిస్తున్నా అంతకు మించి అపజయాలను బయట పడకుండా దాచిపెట్టినట్లు తెలుస్తున్నది.

సోవియట్ యూనియన్ ప్రజలందరికీ- 20 కోట్లు-చాలినంత మాంసం, వెన్నపాలు, గుడ్లు ఇప్పటికీ అందించలేకపోతున్నట్లు మాస్కో సెంట్రల్ కమిటీ తీర్మానంలో పేర్కొనబడింది.

చైనాలో 1959లో కంటే కూడా పంటలు ఘోరంగా దెబ్బతిన్నాయి. పార్టీ "నిత్యావసర వస్తూత్పత్తి కార్యక్రమాన్ని" తీవ్రంగా అమలు జరపటానికి వాగ్దానం చేయటంతో పాటు "కష్టాలను" ఎదుర్కొనాలనీ, "ప్రజలపైన కఠోర బాధ్యతలు" ఉన్నాయనీ, హెచ్చరికలు చేసింది.

చైనా గ్రామీణ ప్రాంతాలలో సంక్షోభం చెలరేగినట్లు వస్తున్న ధ్రువపడని వార్తల మధ్య మరమ్మతుకు ఉద్యమం సాగించటానికి, "విద్రోహులను శిక్షించటానికి" ప్రభుత్వం వాగ్దానం చేసింది. దీని వెనుక ఎన్నో కథలున్నట్లు అర్థమవుతున్నది.

గత నాంకింగ్ మాస్కో పీపింగు ప్రభుత్వాలు చేసిన ప్రకటనలలో గుట్టు చాలా ఉన్నది. వ్యవసాయ రంగాలలో ఆ దేశాల అపజయాలకు పక్రతి కారణాలు చెప్పటంలో నిజం లేదంటున్నారు విషయజ్ఞులు.

రెండు దేశాలలోనూ వ్యవసాయ పథకాలు తయారు చేయటానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవటం జరిగింది.

నిరంతరం అపజయాలకు లోనవుతున్న వ్యవసాయరంగాన్ని పునర్వ్యవస్థీకరించటం ఒక్కటే తరణోపాయంగా ఉభయ దేశాల అధికారులు భావిస్తున్నారు.

రెండు దేశాలలోనూ వ్యవసాయ వ్యవస్థ కమ్యూనిస్టు సిద్ధాంతాలనుంచి ఉద్భవించిన ఒక రాజకీయ వ్యవస్థ. దీని లక్ష్యం వ్యవసాయ రంగాన్ని వ్యవసాయ పరిశ్రమగా రూపొందించటం. పక్రతి మీద ఆధారపడే వ్యవసాయ రంగం ఈలక్ష్యానికి వ్యతిరేకం. అంతేకాదు సాంప్రదాయకంగా స్వేచ్ఛ అనుభవిస్తూన్న రైతులను తక్షణమే వ్యవసాయాన్ని పరిశ్రమగా మార్చటం, తద్వారా రైతులను పారిశ్రామిక కూలీలుగా చేయటం ఇది వ్యతిరేకం. వాస్తవానికి కమ్యూనిస్టులు తమ లక్ష్య సాధనకు ఇంతవంకు మూడుదశాల వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టారు. ఒకటి సోల్‌ఖోజులు ఇవి ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు. వీటిని వ్యవసాయ ఫ్యాక్టరీలు క్రింద పరిగణించవచ్చును. దీని తర్వాత పరిణామం కోల్‌ఖోజులు- ఇవి "సమష్టి వ్యవసాయ క్షేత్రాలు" ఇవే రష్యాలో ముఖ్యమైన వ్యవసాయ వ్యవస్థ. ఇబ్బందులకు కూడా ఇవే పేరు పొందినవి. మూడవ పద్ధతి "చైనా కమ్యూన్లు" ఇవి సహకార వ్యవసాయ క్షేత్రాలు కావు. సైనిక కేంద్రాల వంటివి. వీటిని గురించి పీపింగు ప్రభుత్వం మహా గర్వంగా చెప్పుకొంటుంది గాని, కమ్యూనిస్టు చైనా వ్యవసాయ సమస్యలను తీర్చటంలో విఫలమైనవి.

అయితే సోవియట్ రష్యా గానీ కమ్యూనిస్టు చైనా గానీ తమ వ్యవసాయ విధానాలను మార్చుకొనే సూచనలేమీ కనపడటం లేదు.

కమ్యూన్ల నిర్మాణంలో వెనుకంజ వేసేది లేదని చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం మరింత గట్టిగా చెబుతున్నది.

రష్యాలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల విషయంలో అధిక శ్రద్ధ తీసుకొనే విధంగా నూతన ఆర్థిక పథకాలను రూపొందించుకొంటున్నది. అయితే ఇప్పటికీ సమష్టి క్షేత్రాలే విస్తారంగా ఉన్నవి. వీటిలో కొన్నింటికి కొత్త మేనేజర్లు, కొత్త సలహాదారులు నియమించబడవచ్చును. అయితే పంపిణీవిధానంలో మార్పులు తీసుకురావడం ఇప్పుడు ముఖ్యమైన పనిగా పెట్టుకొన్నారు.

దీని లక్ష్యం సమష్టి క్షేత్రాలకు అధికంగా యంత్రాలు సరఫరా చేయటం. వ్యవసాయోత్పత్తులను మరింత సమర్థవంతంగా పంపిణీ చేయటం. అంటే పాతకు కొత్త మెరుగు దిద్దుతారన్నమాట. అయితేపంపిణీ చేయటానికి కావలసినన్ని యంత్రాలు, తగినన్ని వ్యవసాయోత్పత్తులు ఉన్నవా అనేదే ఇప్పటి సమస్య.

ఏది ఏమైనప్పటికీ ఇప్పటి పద్ధతిని పూర్తిగా మార్చే సూచనలేవీ కనపడటం లేదు. కాగా కమ్యూనిజంలో ఆశించే విధంగా కమ్యూనిస్టు వ్యవసాయ విధానంలో లక్ష్యాలను సాధించటం సంభవమా అనే అనుమానం ప్రబలుతున్నది.

గత సంవత్సరం యూరోపియన్-రష్యా మొదలు యాంక్సీ లోయవరకు గల వవస్యాయ క్షేత్రాలలో జరిగిన సంఘటనలే ఈ ప్రశ్నకు మంచి సమాధానం.

ఈవ్యవసాయ సమస్యలకు మూలం పనిలో ఇప్పుడు బాగా తెలిసి వస్తున్నది. దశాబ్దాలతరబడి కమ్యూనిజములో ప్లానింగు కృషిని, మనుష్యశక్తిని, పెట్టుబడులను భారీ పరిశ్రమల కే వినియోగిస్తూ- వ్యవసాయాన్ని అశ్రద్ధ చేయటం జరిగింది.

ఆ విధంగా మానవ అవసరాలను పూర్తిగా అలక్ష్యం చేసినట్లు రష్యా, చైనాలలో ఇప్పుడు ఒప్పుకొంటున్నారు.

కమ్యూనిజం అసలు లక్ష్యమైన భారీ పరిశ్రమల నుంచి కమ్యూనిస్టుల దృష్టి మానవ అవసరాల మీదకు ప్రసరించే విధంగా వాళ్ళ వైఖరిలో మూలమైన మార్పు వస్తుందా రాదా అనేదే ఇప్పటి సమస్య.

నేతాజీ జన్మదినోత్సవం

శ్రీ యర్రమిల్లి నరసింహారావు జోహార్లు

తణుకు, ఫిబ్ర 1

నేతాజీ సుభాస్ చంద్రబోస్ జన్మదినోత్సవ సందర్భమున ఈ మధ్య ఇచ్చట "క్లబ్" భవనములో బహిరంగసభ జరిగినది. సభకు శాసనసభ్యులు శ్రీ ముళ్ళపూడి వారిశ్చంద్ర ప్రసాద్ ఎం. ఎల్. ఏ. అధ్యక్షత వహించిరి. నేతాజీ గ్రంథకర్త శ్రీ ఎర్రమిల్లి నరసింహారావుగారు సుభాస్ చంద్రుని జీవితములలో వివిధ ఘట్టములను పమిళుచేసిరి. భారత రాజకీయాంతరిక్షమున ధ్రువతారవలె వెల్గొందుచున్న నేతాజీ జీవితము నేటి యువకులకు భావితరము వారికి మార్గదర్శనమనియూ, అకళంక దేశభక్తి, అనుపమ త్యాగనిరతికి నేతాజీ ప్రతిబింబమనియూ ఉద్ఘాటించిరి. జాతి ఐక్యతకు జాతీయ నాయకుల సంస్మరణ దోహదకారి కాగలదనియూ, అబ్రహాంలింకన్ జీవితచరిత్ర పవిధముగా అమెరికన్ ప్రజలను సమైక్యత పరచుచున్నదో అట్లే నేతాజీ జీవిత గాథ భారతదేశ ఐక్యతకు దేశీయులను ప్రోత్సహించ గలదని వివరించిరి. నదీ నదములు పర్వతశ్రేణులు మనలను ఉత్తేజ సంభరితములు చేయగలవు. అట్లే నేతాజీవంటి రవి మహోజ్వలతేజుని వీర రస సంభరిత గాథ దేశీయులను ఉత్తేజ పరచగలదని ఉపన్యసించిరి. శ్రీ హామర్తి వెంకట రమణరావుగారు జాషువా రచించిన ఖండ కావ్యములోని నేతాజీ పద్యములను చదివి వినిపించిరి. శ్రీ కాట్రావులపల్లి సుబ్బారావుగారు ప్రసంగించిరి.

మద్రాసు రాష్ట్రంలో కాగితం మిల్లు

కావేరి స్టేషన్ సమీపంలో స్థాపన

మద్రాసు, ఫిబ్రవరి 1

మద్రాసు పరిశ్రమలమంత్రి ఆర్. వెంకట్రామన్ రాష్ట్ర శాసన సభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ తిరుచెంగోడు తాలూకాలోని కావేరి రైల్వే స్టేషన్ సమీపములో ఒక కాగితంమిల్లు స్థాపనకు చర్యలు తీసుకోబడుతున్నాయని, ఇది పరిశ్రమల విభాగంలో ఏర్పరచబడగలదని తెలిపారు.

బేసిక్ విద్యాసప్తాహము

వనపర్తి, ఫిబ్రవరి 1

తేది 20-1-61నుండి తేది 26-1-61 వరకు వనపర్తి బేసిక్ శిక్షణాలయమున బేసిక్ విద్య సప్తాహము జరుపబడినది. ఇట్టి ఘనమైన సప్తాహమునకు తేది 20 జనవరి 61 సాయంత్రం (6) గంటలకు శ్రీ డా॥ ఎస్.వి. తీర్థ ఎమ్. ఎ. ఎమ్.యి.డి. పి.హెచ్.డి. (యు. ఎస్. ఎ.) గారిచే ప్రారంభోత్సవము జరుపబడినది. శ్రీ వారు మరియు శ్రీ మహమ్మద్ షఫీ ప్రధానోపాధ్యాయులవారు బి. టి. యస్. వనపర్తిగారు బేసిక్ విద్యపై అమూల్య సందేశములను ఇచ్చిరి. తదుపరి విద్యార్థులచే "పిడకల" అను నాటిక ప్రదర్శింపబడినది. ప్రతిదినము ప్రభాతఫేరి, సాంఘిక సేవ, నాటికలు, విచిత్ర వేషధారణలు నవీన విద్యపై ఉపన్యాసములు జరుపబడినవి.

21 వ తేదీన శ్రీ శతగోపాలాచారిగారి అధ్యక్షమున ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యపై ఉపన్యాసములు జర్గినవి. ఆనాటి సాయంత్రమున "అవస్థాలు" అనునాటిక విద్యార్థులచే ప్రదర్శింపబడినది. 22 వ తేదీన శ్రీ కె. ముత్యాల్ రెడ్డి (అడ్వకేట్)గారి అధ్యక్షమున "బేసిక్ విద్య- పనితో సమన్వయము" అను విషయంపై చర్చలు జర్గినవి. తర్వాత 4 గంటలకు మాత్రయజ్ఞము జరుపబడినది. నాటిరాత్రి విద్యార్థులచేత "ప్రతిజ్ఞ" మరియు "పహారా బుండ్ రుస్తుమ్" అను నాటికలు ప్రదర్శింపబడినవి. 23 జనవరిన ఉదయము 10 గంటలకు శ్రీ ముత్యాల్ రెడ్డి గారి అధ్యక్షతన "మాక్ పార్లమెంటు" జరుపబడినది. సాయంత్రం 3 గంటలకు సాంఘిక సేవచేయబడినది. రాత్రి 7 గంటలకు "నిషేధరాయులు" అను నాటిక ప్రదర్శింపబడినది. 24 వ తేది ఉదయం 8 గంటలకు జగన్నాథరెడ్డి (అడ్వకేటు, సమితి (ప్రెసిడెంటు)గారి అధ్యక్షమున "నవీన విద్య- స్వయంపోషకత్వము" అను విషయముపై ఉపన్యాసములు జరుపబడినవి. ఆనాటి సాయంత్రం "నాటకములో నాటకము" అను నాటిక ప్రదర్శింపబడినది. 25 జనవరిన "నిర్బంధ, ఉచిత ప్రాథమిక విద్య"పై వ్యాసరచన వక్తృత్వ పోటీలు జరుపబడినవి. ఆనాటిరాత్రి "రేపటికి వాయిదా" అమ నాటిక ప్రదర్శింపబడినది.

26 జనవరి "రిపబ్లిక్ డే" సందర్భమున ఉదయం 8 గంటలకు పతాకారోహణము జరుపబడినది. ఉదయం 9 గంటలకు అటలపోటీలు జర్గినవి. మధ్యాహ్నము 1 గంటకు శ్రీ విష్ణుమూర్తిగారి అధ్యక్షమున "సామూహిక భోజనము" జరుపబడినది. నాటిరాత్రి ఉపాధ్యాయులచేత "డైరెక్టర్ డైరీ" అను నాటిక ప్రదర్శింపబడినది. ప్రతి నాటికకు ప్రథమ, ద్వితీయ, బహుమానములు ఇవ్వబడినవి పై నాటికలు శ్రీ ఆర్. వెంకటేశ్వర్ రావు బి. ఎ. బి. యి. డి. శ్రీ కె. వెంకటేశ్వరరావు బి. ఎ. బి. యి. డి. శ్రీ ఇక్బాల్ అహమ్మద్ గారి దర్శకత్వమున ప్రదర్శింపబడినవి. యీ విధమున నవీన విద్య సప్తాహము జయప్రద మొనర్చి విద్యా ప్రచారము చేయబడినది.

సాంస్కృతిక ప్రదర్శనలు

హరిజన గిరిజన సభలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఈనెల 5, 6 తేదీలలో యిక్కడ జరుగనున్న అఖిలభారత నిమ్నజాతులు, గిరిజన శాసనసభ్యుల సమ్మేళన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సాంఘికసంక్షేమశాఖాధికారి సాంస్కృతిక ప్రదర్శనలు యేర్పాటు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రదర్శనల కొరకు ఈనెల 3, 4 తేదీలలో తన కార్యాలయంలో నారాయణగూడా సాంస్కృతిక ప్రదర్శకులకు గిరిజనుల డప్పులనృత్యములు, భరతనాట్య, కవాలి, ముషాయిరా, బుర్రకథ మొదలైన అంశాలలో రిహార్సల్ యివ్వబడుతుందని, యింకా వీటిలో పాల్గొనగోరు కళాకారులు పైతేదీలలో డైరెక్టర్‌ను కలుసుకొన్న వెంటనే ఉచితరవాణా, భోజనవసతి సౌకర్యాలు కల్పించబడగలవని చెప్పబడుచున్నది. ఈప్రదర్శన కార్యక్రమాలు హరిజన, గిరిజన కళాకారులుమాత్రమే పాల్గొనుటకు నిర్దేశించబడినట్లు తెలుస్తున్నది.

కాటక పరిస్థితులు

గుజరాత్‌లోని కొన్ని గ్రామాలలో

అహ్మదాబాద్, ఫిబ్ర 1

పంచమహాల్లాజిల్లాలోని సంత్రాంపూర్ తాలూకాలోని 115 గ్రామాలలో కాటక పరిస్థితులు ఏర్పడినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించినది. సబర్‌కాంత జిల్లాలోని మేహ్‌రాజ్ తాలూకాలోని 17 గ్రామాలలోను కాటక పరిస్థితులు ఏర్పడినవి.

రాకెట్ బ్రాండ్‌తో
తయారుచేయబడునట్టి
ఫెనిస్ & స్వీట్లు
మంచిరుచినొసంగును.
మైదా ఫెనీపిండి.
SABA.

కరాచిలో ఎలిజబెత్ రాణికి స్వాగతము

కరాచి, ఫిబ్ర 1

ఎలిజబెత్ రాణి ఆమె భర్త డ్యూక్ ఆఫ్ ఎడింబరో నేటి ఉదయం అహ్మదాబాద్ నుండి ఇక్కడికి వచ్చారు.

విమానంనుండి రాణి దిగగానే గవురవసూచకంగా 21 తుపాకులు కాల్చబడినవి. విమానంవద్దకు పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ ఫీల్డుమార్షల్ డ్రెస్‌లోవెళ్లి రాణికి స్వాగతం చెప్పారు. వేలాదిప్రజలు విమానాశ్రయానికి వచ్చి జయజయధ్వానాలతో బ్రిటిష్ రాణికి స్వాగతంయిచ్చారు.

అయూబ్‌ఖాన్ తనమంత్రిమండలి సభ్యులను కరాచిలోని కామన్ వెల్తు హైకమీషనర్లను రాణికి పరిచయం చేశారు. తర్వాత గార్డు ఆఫ్ ఆనర్ ఇవ్వబడినది రాణి మరియు డ్యూక్ పాక్ అధ్యక్షుని భవనానికి వెళ్ళారు. పదమూడుమైళ్ళ త్రోవపొడవునా ఇరువైపులా ప్రజలు గుమిగూడి బ్రిటిష్‌రాణిని తిలకించారు.

కార్యకర్తలపట్ల నాయకుల ప్రవర్తన

కర్నూలు పట్టణకాంగ్రెస్ అధ్యక్షునివికుర్త

(మా. వి.)

కర్నూలు, ఫిబ్రవరి 1

"జనరల్ ఎన్నికల్లో చూపిన అభిమానము ఇతరప్పుడు మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలను చూడరు" అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య నిన్నటి రోజున కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసినసమావేశంలోఅన్నారు. శ్రీ రామయ్య ఇంకాఇలా అన్నారు: "మంత్రిపదవులు శాశ్వతమని కాంగ్రెస్ కార్యకర్తలు గంటలతరబడి ప్రభుత్వ అతిథిగృహందగ్గర కాచుకొన్నప్పటికి పలుకరించరు. మరియు వ్రజావసరాలకే వెళ్ళాలన్నప్పటికి పలుకుబడిగల వ్యక్తిద్వారా మంత్రులవద్దకు పోవాలి లేదా తమ వర్గాల వారిద్వారా సంప్రదించాలి. వీరంతా కాంగ్రెస్ పేరట గెలుపొంది కాంగ్రెస్ కార్యకర్తలను చూస్తే పలుకరించరు" అని అన్నారు.

తర్వాత శ్రీ యస్. కె. లింగం (ఎం.ఎల్.ఏ.)మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో, శాసనసభలలో పెత్తనదార్లు; స్వార్థపరులు; భూస్వాములు పోవాలనో వెనుకబడిన జాతులంతా కాంగ్రెస్ లోచేరి పైవారిని ఓడించాలి. అప్పుడే వెనుకబడినప్రదేశాలు; జాతులు బాగుపడుతాయి. ఈనాడు కాంగ్రెస్ కార్యకర్తలు తప్ప పదవుల్లో వున్నవారు రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనరు. పదవులైతే మంత్రులు వచ్చినప్పుడైతే వస్తారు. కాంగ్రెస్ ద్వారా పదవుల్లోవుండి కాంగ్రెస్ సమావేశాలకు రాకపోతే శోచనీయమనిఅన్నారు. శ్రీమతి పి వసుంధరాదేవి మాట్లాడుతూ స్త్రీలను కాంగ్రెస్ లో చేరుమనిఉపన్యాసాలుచేసేవ్యక్తులు తమతమ భార్యలను, స్త్రీలను కాంగ్రెస్ లోచేర్పించరు అనివిమర్శించింది.

మృతవీరుల సంస్మరణ

మేడ్చల్, ఫిబ్రవరి 1

స్థానిక విద్యాసంస్థలలోను,

కంట్రాక్టర్లకు సదవకాశము

అమ్మకము

మిలిటరీ బ్యారక్స్‌నుండి తీసివేయబడినట్టి కట్ స్టోన్స్, ఇటుకలు పూంట్ వాడి, తిర్మల్‌గిరి, సికింద్రాబాద్‌నందు అమ్మబడును. అమ్మకం ప్రదేశమున వ్యక్తిగతముగా సంప్రదించండి:

మహమ్మద్ ఉస్మాన్
కంట్రాక్టర్.

ఇండియన్ నావి

దిగువ నుదాహరించిన కంట్రాక్టులకు 1-4-61 నుండి 31-3-1962 వరకు భారతాధ్యక్షుని తరపున, కమాండర్, ఈస్టుకోస్టు, విశాఖపట్నంవారు 28-2-1961 వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండరు ఫారములు మరియు సంబంధించిన ఇతర సమాచారమును పై వారి కార్యాలయమునుండి పొందవచ్చును. టెండరు ఫారములకు దరఖాస్తులు పంపించువారు, తమకు దేనిలో ఆసక్తి యున్నది ప్రత్యేకముగా గుర్తించవలెను.

ఐ. ఎన్. ఎస్. సర్కార్స్, విశాఖపట్నం, సర్వీసుజనరల్స్‌కు యూనిఫారములు కుట్టుట కంట్రాక్టు అంచనా విలువ రు. 38,600/- సివిలియన్ వస్త్రాలకు యూనిఫారములు కుట్టుట కంట్రాక్టు అంచనా విలువ రు. 18,800/- సిక్ బేలివెన్ వాషింగ్, కంట్రాక్టు అంచనా విలువ రు. 1,100/- ప్రభుత్వ వస్త్రములు ఉతుకుట, కంట్రాక్టు అంచనా విలువ రు. 2,000/-

జేస్ విక్ట్యులింగ్ యార్, విశాఖపట్నం. ఆహార దినుసుల సప్లయి: కంట్రాక్టు అంచనా విలువ రు. 21,400/- మాంసము, చేప, గుడ్లు, కోళ్ళ సప్లయి. కంట్రాక్టు అంచనా విలువ రు. 2,67,100/- ఐస్ సప్లయి: కంట్రాక్టు అంచనా విలువ రు. 7,900/- కూరలు, వండ్లు, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ సప్లయి: కంట్రాక్టు అంచనా విలువ రు. 1,54,800/- బొగ్గు, క్విక్ లైమ్/స్లాక్డులైమ్ మరియు వంట చెరకు: కంట్రాక్టు అంచనా విలువ రు. 41,800/-

నావల్ ఆర్మమెంట్ డిపోట్ విశాఖపట్నం:- రిపేరు/టవర్ హోల్/తూనిక స్కేళ్ళు మరియు తూనికరాళ్ళ నిర్వహించుట. కంట్రాక్టు అంచనా విలువ రు. 1,440/-

DA-207(2)/60.

దివాన్ దేవిడి వద్ద
1961 ఫిబ్రవరి 5
ఉ॥ 10-0 గం॥

వేలం అమ్మకం

పెద్దమొత్తములోగల రంగూన్ టేకువుడ్ దూలములు గృహనిర్మాణమునకు ఉపయోగపడు వాసములు, తలుపులు, కిటికీలు, జింకు షీట్లు ఇనుపకమ్మలు గడ్డలు మరియు గాలిజంగ్ యొక్క జమ్మిద్ మహల్ దేవిడి నుండి సేకరించిన నిర్మాణపు వస్తువులు, ఫర్నీచరు, కార్పెటు, డ్యూరీలు, సైకిళ్ళు మొదలగునవి వేలము చేయబడును.

ఫిబ్రవరి 4 వ తేదీ శనివారము తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్ ఫోన్ నెం. 5111.

నేడు సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీ.

ఉమా సుందరి

తా: ఎన్. టి. రామారావు, శ్రీరంజని, రేలంగి, కన్నాంబ.

కమల్ టాకీసు
(Nima) హైద్రాబాద్.

6 వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి

శ్రీసీతారామ కళ్యాణమ్
(తెలుగు)

కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
హనుమాన్ - రాయ్‌చూర్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix.)

లేఖావళి

గ్రామ వైద్యుల రిజిస్ట్రేషన్ ఆర్యా!

ఆంధ్ర - తెలంగాణాలో వేలాది సంఖ్యలో రిజిస్ట్రేషన్ పొందలేని వైద్యులున్నారు. వీరు కొన్ని సంవత్సరములుగా రిజిస్ట్రేషన్‌కై పరితపించుచున్నారు. ప్రస్తుతము రిజిస్ట్రేషన్ అంటేనే వీరికి ఎక్కడలేనంత భయం కలుగుతుంది. రిజిస్ట్రేషన్ పొందుటకు ఇంటర్వ్యూలు, పరీక్షలు మొదలగునవి పెట్టుచున్నారని అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పగలమా? అనేదే వీరికిగల భయానికి కారణం.

వీరు ఆయుర్వేద వైద్యమే వృత్తిగా వంశపారంపర్యంగా వైద్యసేవచేస్తూ జీవించుచున్నారు. గ్రామాలలో ప్రజారోగ్యముతో ప్రజారోగ్యాన్ని సంరక్షించుతున్న యీ అనుభవ వైద్యుల సేవ సర్వజన విదితమే. ఆయుర్వేద విశిష్టతను సంరక్షిస్తూ ప్రజారోగ్యావసరములు తీర్చుతూ ప్రభుత్వ దృష్టికి రాని అనుభవ ఆయుర్వేద వైద్యులు అధిక సంఖ్యల్లో గ్రామాల్లో వుంటున్నారు. ఇట్టి వైద్యుల స్థితిగతులు గుర్తించి వీరికిగల భయాన్ని తొలగించి, యే విధమైన ఆటంకములు కలుగకుండా రిజిస్ట్రేషన్ చేయుట నేడు చాలా ముఖ్యావసరమైనది.

మన దేశంలో పేద ప్రజానీకం యొక్కువగా గ్రామాలలో వున్నందున యీ వైద్యులకు స్థానం లభించింది. ప్రజల గౌరవానికి, ప్రభుత్వ గౌరవానికి ఆయుర్వేద వైద్యులు పెట్టనికోట. ప్రభుత్వం వెంటనే ఆదరవంతులైన ప్రజామన్ననలనుపొందిన వీరిని వెంటనే గుర్తించి వీరి కన్నింటగు ప్రాతినిధ్యం యివ్వగలరని రిజిస్ట్రేషన్ సులభముగా పొందే సౌకర్యం లభించగలదని ఆశిస్తున్నాను.

ఇట్లు
డా॥ డి. హనుమంతరావు

అమెరికా రాయబార కార్యాలయ ఉద్యోగి ఆత్మహత్య

కొత్త ఢిల్లీ, ఫిబ్రవరి 1

ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయ ఉద్యోగి జార్జు మెకార్థె (వయస్సు 38 సంవత్సరాలు.) నిన్న మధ్యాహ్నము ఆత్మహత్యచేసుకున్నాడు. ఈతని ఆత్మహత్య కారణము ఏమిటో తెలియరాలేదు. ఈతనికి భార్య ఇద్దరు పిల్లలు కలరు.

శ్రీ టి. ఎం. నారాయణ స్వామి పిళ్లై

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

యునివర్సిటీ గ్రాంట్ల కమిషనుకు అధ్యక్షులుగా నియుక్తులైన డాక్టరు వి. ఎస్. కృష్ణస్థానే అన్నామలై విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సెలర్ శ్రీ డి. ఎమ్. నారాయణస్వామిపిళ్లై యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను సభ్యులుగా నియుక్తులైనారు యూనివర్సిటీ గ్రాంట్ల కమిషనులో అధ్యక్షునితోసహా 9 మంది సభ్యులు ఉన్నారు వీరిలో ముగ్గురు వైస్ ఛాన్సెలర్లు ఇద్దరు ప్రభుత్వ ప్రతినిధులు, తక్కినముగ్గురు అనధికారులు.

బిహార్ ఎగువ దిగువ శాసన సభల సమష్టి సమావేశం

పాట్నా, ఫిబ్రవరి 1

బిహార్ గవర్నర్ డాక్టర్ జాకీర్ హుసేన్ బిహార్ శాసనసభ శాసన మండలి సమష్టి సమావేశాన్ని ఫిబ్రవరి 6 వ తేదీ ఉదయం 11 గంటలకు ఏర్పాటుచేశారు.

భిక్కనూరులో యువజన మండలి కాంగ్రెస్ స్థాపన

భిక్కనూరు, ఫిబ్రవరి 1

26 జనవరి రిపబ్లిక్ దినోత్సవరోజున శ్రీ కె. వెంకటరామారెడ్డి అఖిలభారత యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగారు ప్రారంభోత్సవము జరిపిరి. యువజన కాంగ్రెస్ గురించి వాటి ఆశయాలను, నియమాలను సవిస్తరముగా ఉపన్యసించి గ్రామాభివృద్ధి కొరకుయువజన కాంగ్రెస్ చాలపనిచేస్తున్నదని వివరముగా తెలిపిరి. మరియు శ్రీ డి. నారాయణరెడ్డిగారు, శ్రీ శ్రీరాం నాగభూషణముగారు యువజన మండల కాంగ్రెస్ అభివృద్ధికార్యక్రమముకొరకు వివరముగా ఉపన్యసించిరి. ఈమహాసభలో పలుగ్రామాల నుండి మరియు పురప్రముఖులు వచ్చి పథను విజయవంత మొనరించిరి. సాయంత్రం నాలుగుగంటలకు కార్యవర్గ సభ్యులను ఈక్రింది విధముగా ఎన్నుకొనబడినది.

ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీరాం నాగభూషణంగారు, కార్యదర్శి శ్రీ ఎం. భూమాబారిగారు, కోశాధిపతి శ్రీ జి. గంగయ్యగారు.

కార్యవర్గసభ్యులు: గంగెల్లిమల్లయ్యగారు, గూడూరి బుచ్చినర్సింలుగారు, పి. భాగ్యరెడ్డిగారు, బూర్ల హనుమాండ్లుగారు, టి. రామస్వామిగారు, అమృతసేనారెడ్డిగారు, ఎస్. బాల్ వీరయ్యగారు, బూర్లబలరాంగారలు, కురిశి బాల్ లింగంగారు, పిన్న బాగయ్యగారు,

గద్వాల హైస్కూలు వార్షికోత్సవములు

(మా. వి.)

గద్వాల, ఫిబ్రవరి 1

జనవరి 29వ తేదీ ఆదివారంనాడు సాయంత్రం 6 గంటలకు గద్వాల ఉన్నతపాఠశాల వార్షికోత్సవాలు స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ రాయ్‌హింద్ కిశోర్ బి.ఎ.ఎల్.ఎల్.బి. గారి అధ్యక్షతలో జరిగినవి. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రశాఖాధ్యక్షులు శ్రీమాన్ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు ప్రధాన ఉపన్యాసకులుగా ఆహ్వానింపబడినారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక పురప్రముఖులకూ అధికారులకూ పాఠశాల ఆవరణలో తేనీటివిందు జరుపబడినది. సభాధ్యక్షులచే వివిధ ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకుబహుమతి ప్రదానం చేయింపబడినది.

సాయంత్రం 6 గంటలకు వందేమాతరం జాతీయ గేయగానంతో సభారంభమయినది. పాఠశాలవిద్యార్థి సంఘాధ్యక్షులు చాంబా పాపా వక్తలకూ ప్రేక్షకులకూ స్వాగతం పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీర్ వయాజుద్దీన్‌గారు పాఠశాల వార్షిక నివేదిక నివేదిస్తూ రోజురోజుకూ అధికమగుచున్న విద్యార్థి సంఖ్యకు తగినట్లుగా పాఠశాల భవనమును యెంత పెంచుచున్నా ఆపరిష్కృతమూ, పరిష్కృత దుస్సాధ్యమూ అయిన సమస్యగానే వుండిపోవుచున్నదన్నారు. పాఠశాల అంధ్రోపాధ్యాయులు శ్రీమాన్ లక్ష్మణాచార్యులుగారు ముఖ్య ఉపన్యాసకులు శ్రీమాన్ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులగారినీ అధ్యక్షులయిన శ్రీ రాయ్ హింద్ కిశోర్ గారినీ పరిచయం చేశారు.

శ్రీమాన్ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు తమ ప్రసంగంలో ఇలా తెలిపారు:

"భారత ప్రభుత్వం ఇటీవల మన దేశంలో యెమోషనల్ యింటిగ్రేషన్ అనబడే భావవికాస సమైక్యత యొక్క ఆవశ్యకతా, దానిప్రాప్తికి విధానాలూ పరిశీలించి రూపొందించుటకు సంపూర్ణానంద్ గారిని నియమించినది. ఇండియాలో ఐకమత్యములేదు అన్న అపవాదున్నది. ఐకమత్యం అనబడేది అనేకభాషలూ, ఆచారాలూ, ప్రాంతాలూ, సాంప్రదాయాలూ, ఆచారాలూ వుండేచోటైనా ఎన్నటికీ వుండజాలదు. రాజకీయంగా వెనుక మౌర్యులకాలంలోనూలేదు. ఇంగ్లాండు ఒక దేశమే శాసువ్నా రవి యస్తమించని రాజ్యపాలకులు ఇంగ్లీషువారు అనిపించుకున్నారు; పాలించగలిగారు. భారతదేశంలో కులమత జాతివిభేదాలున్నాయని ఐకమత్యంలేదని ఇంగ్లీష్ వారు ఆక్షేపించారు. కాని అటువంటి విభేదాలు ఎన్నివున్నా వైవిధ్యమెంత వున్నా భావవైరుధ్యంలేదనీ ఐక్యత గలదని పండితులనేకులుర్గ్రంథాలే సహేతుకంగావ్రాసి నిరూపించివారు.

ఈనాడు మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా భావదాస్యం పోలేదు. అది హృదయ సంబంధి. ఆ హృదయ కలయికరాజాలంటే మనవేటి విద్యావిధానం, సామాజిక జీవనవిధానాలలో మార్పులు రావాలి. ఈనాడు అనంతంగా భౌతికాభివృద్ధికి ప్రణాళికలూ వ్యయములూ జరుగుచున్నవి; అభివృద్ధి అగుచున్నది. కానిహృదయ వికాసం నశిస్తున్నది. దేహసౌష్టవమూ బుద్ధి సౌష్టవములకు కృషి జరుగుచున్నది. పరిపూర్ణ మానవతకు వీనితో పాటు ప్రధానముగా హృదయ సౌష్టవముకూడా అవసరము; అదిగ్రహింపబడడం లేదు.

వార్షిక దినాలలో సంవత్సరానికి ఒక్కనాడు లేక్‌దినం లాగ సాంస్కృతిక కార్యక్రమాలంటూ ఏర్పరస్తున్నాము. కాని వీనినుండి మనోవికాసం కలుగదు. హృదయ వికాసం లేకుంటే యింకెన్నివున్నా దేశభద్రతకు ప్రమాదమే. ఈ సమస్యనే రామాయణంలో వాల్మీకి యేనాడో అన్నాడు. దీపలం హృదయ బలాల దృష్టితో రామ రావణుల చిత్రించాడు. ఆంగ్ల దృక్పథంతో చూస్తే రావణుడు మహోన్నత వ్యక్తిగా కన్పిస్తాడు. పండితలలంటే పండితలలంత బుద్ధిబలమని మాత్రమే అర్థం. రావణునికి హృదయం లేనందునే అలా అయినాడు.

భారతీయుల ప్రాచీన వాస్తుశిల్ప శాస్త్ర పరిపూర్ణతలు రామాయణములోని సుందరకాండలో చూడవచ్చు. ఇంజనీరింగ్ యంత్రనిర్మాణశాస్త్రాలు అందుచదివితే యీ నాడు మన నిర్మాణాలు అర్థరహితముగా తోచును. మన ప్రాచీన వాస్తుశిల్ప విశేషాలు మెచ్చుకొంటూనే యీనాడొక రాజధాని, ప్రాజెక్టులు కట్టాలంటే ప్లానులను పరాయివారిని వేడి తెలుసుకొనే గతి పట్టింది.

హృదయ వికాసానికి సంగీతం-కవిత్వం లాంటి లలితకళలు, శిల్పమూ మొదలయినవి కావాలి. వాటికి యథార్థవికాసం కలగడం లేదు. స్కూళ్ళల్లో తెలుగు ఇంగ్లీషు పొయిట్రీ చదువుతున్నారంటే శబ్ద తాత్పర్యాలు తప్ప శబ్ద సౌందర్యం బోధింపబడడంలేదు. ఈనాడు హృదయవికాసం లేనందునే ఉద్వేగం ఒక్కసారిగావుట్టి వెంటనే చల్లారుతున్నది. శివానందుని ఉపన్యాసం వింటుంటే అలా ఉండాలనిపిస్తుంది. నెహ్రూ ప్రసంగం వింటుంటే ఔననిపిస్తుంది. స్వతంత్రపార్టీవారిమాటలు వింటుంటే నిజమనిపిస్తున్నది. దీనికి కారణం స్వతంత్రభావనా పటిమ లేకపోయినది. హృదయ జడత్వం ఏర్పడింది.

మనకీనాడు తెలిసింది చేస్తున్నది ఒకటే. కూడూ గుడ్డా, డబ్బూ కనపడిన వలకరించిన ప్రతిదేశం వాడినీ చేయిచాచి బిచ్చమెత్తుకోడము, అప్పు తెచ్చుకోడము. విదేశాలుగోశాంతరయానాలవరకునూతన శాస్త్ర సృష్టులు చేసుకుంటున్నారు. మనమహాత్ముడు గాంధీ, మధనమోహన మాలవ్యాల గురించి విదేశీయులు ఇండియా యిద్దరు బిచ్చగాళ్ళ కన్నదన్నారు. అయితే వారు యాచించింది మహత్తర లక్ష్యసిద్ధికి. మనఆర్థిక మంత్రిగారు ఈనాడు ప్రతుకు దెరవుకొరకు ప్రతిదేశాన్నీ కూడా గుడ్డా బిచ్చమడుగుచున్నారు. మన ఏవిశయ లక్ష్మీ పండిట్ - నెహ్రూలాంటి వారికి విదేశాల్లో విందులిచ్చినంత మాత్రాన భారతీయులను విదేశీయులు గౌరవిస్తున్నారనుకోడం అవివేకం. లాంఛనప్రాయంగా వేదికలమీద ఇకిలిస్తున్నట్లు నటించడం మాత్రమే. ఎంత సేపటికీ మనగతి అముక్తమాల్యదలోని అనిష్ఠానిధి గేహసీమనడురేయాలించినన్ మ్రోగు అనే పద్యాలు చదివి ఉబ్బిపోవడం వరకేనా తెలుపుటకినీ

ఈనాడు ఏ నిర్మాణం చేసుకోవాలన్నా యితరదేశీయులే నమూనాలు చూపాలి. ఇతర దేశీయులు మెచ్చుకొన్న భారతీయములే గొప్పవి అయినవికదా? ఏ ఆక్స్‌ఫర్డులోనో డిగ్రీ పొందితేనే వాడు విద్యా నిష్ణాతుడు కదా? మనభావదాస్యం నేటికీ రోజురోజుకూ ఆకాశమంటుచున్నది. ప్రతిదానికీ గప్పా అమెరికాల నడుగోక తప్పడం లేదు.

కుదాళయాలూ: స్వార్థాలూ, కుచ్చితాలతోనే మనవారు కాలహరణంచేస్తున్నారు. ఈ పోటీలు, విజ్ఞాన వికాసానికే అయితే దేశం యెంతో బాగుపడుతుంది. దేశ స్వాతంత్ర్యం భద్రంగా వుండాలంటే వైజ్ఞానిక విప్లవం రావాలి. ఆనాడే మనం పాడే సుజలాం సుఫలాం సస్య శ్యామలాం వందేమాతరం అని పాడేపాట సార్థకంకాని అంతవరకూ యెంతగొంతు లెత్తి పాడినా వట్టి బూటకమే అవుతుంది. ఆ హృదయ వికాసానికే మనం పోరాడాలి పాటుపడాలి" అని ముగించారు.

రు. 1000/- బహుమతి

ఇప్పుడు మీరు విచారించనవసరములేదు. మీ సమస్యలు పరిష్కారమునకు వచ్చి తగిన ప్రచారము ఫలితము నిచ్చును. క్లిష్ట పరిస్థితులలో ప్రశాంతముగా వుండండి. ఈ వింతైన ఉంగరము మీ వేలికి ధరించుటవల్ల ఎటువంటి కఠిన మనస్సుగల వారైనను పేరు తలచినంత మాత్రమున మీకు స్వాధీనమయ్యెదరు. ఎంతటి దూర ప్రదేశమునున్న స్త్రీ లేక పురుషుడు మీ సమీపమునకు వచ్చెదరు. ఎంతటి కఠిన సమస్య మరియు శత్రుత్వము వశీకరణ మరియు మీ అభిరుచికి తగిన పురుషుడు లేక స్త్రీని వివాహము చేసుకొనుట మున్నగు విషయముల పరిష్కారమునకు తగియున్నది. మరియు మీ వ్యవహారములు, పరీక్ష, వ్యాపారము మున్నగు జీవిత సమస్యల విజయవంతముగాచేయు వరప్రసాది. దుష్టగ్రహములు తొలగిపోవును. అదృష్టము మిమ్ముల వరించి జీవితాంతము వరకు సుఖముగా వుంచును. ప్రశాంతత, పురోభివృద్ధికి తోడ్పడు యీ ఉంగరము వెల రు. 1/15- ప్రత్యేకమైనది రు. 3/- మరియు ప్రత్యేకశక్తి గలది రు. 8/15- ఇది విద్యుత్ మెరుపు వంటిది. కోర్కెల నెరవేర్చని యెడల డబ్బు వాపసు.

MAHA LAXMI JOTISH ASHRAM (G. P.)
Adarsh Nagar, Azadpur- DELHI.

4 వ సంయుక్త వారము
ఆర్. ఆర్. పిక్చర్స్:

*** ఇంటికి దీపం ఇల్లాలే ***

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, వి. సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి, గిరిజ, మాలతి, రమణారెడ్డి, కన్నాంబ, నాగయ్య.

సాగర్ అజంతా రామా
హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్
ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥
(Trupix) —విజయ విడుదల.

భారత 3వ ప్రణాళికకు ఆస్ట్రియా తోడ్పాటు

వియన్నా, ఫిబ్రవరి 1

భారతదేశపు మూడవ పంచవర్ష ప్రణాళికకు సహాయం చేసేనిమిత్తము ప్రపంచ బ్యాంకుఏర్పాటు చేస్తున్న సంయుక్తనిధికి ఆస్ట్రియా 28 మిలియన్ డాలర్ల ఇవ్వడానికి అంగీకరించినది.

భారత గనులు ఉక్కు ఇంధన తైలాల మంత్రాంగ కార్యదర్శి ఎస్. భూతలింగం ఇక్కడ ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

నిజామాబాద్ జిల్లా యాదవుల సమావేశం

నిజామాబాదు, ఫిబ్ర 1

నిజామాబాదు జిల్లా వివిధ తాలూకాల యాదవ మహాజనులు శ్రీ కె. రాజారాం యాదవగారి అధ్యక్షతలో సమావేశమై, యాదవ సంఘీయుల, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక ఉన్నతికై చర్చించుకొని, నిజామాబాదు జిల్లా యాదవ సంఘము అను పేర సంస్థను స్థాపించుకొని కార్యనిర్వాహక వర్గమును సర్వసమ్మతిన ఎన్నుకొనినారు. వీరు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘశాఖగా నిజామాబాదు జిల్లా యాదవ సంఘమునుండునట్లు తీర్మానించుకొన్నారు. ఇట్టి సమావేశములో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యుడు శ్రీపోలం వీరయ్య యాదవ, శ్రీ గడ్డం మల్లయ్య యాదవ, శ్రీ చిటబోయిన వీరప్పగార్లు పాల్గొనిరి. స్థానిక కార్యకర్తలు మరియు శ్రీ వీరయ్య వగైరాలు ఉపన్యసించిన తదుపరి కార్యదర్శి కోరికపై ప్రాథమిక ఖర్చులకై సంఘీయులు చాదాపు రు. 25 లు విరాళ రూపముగా నొసంగిరి. అధ్యక్షులకు వందనములతో సమావేశము ముగించబడెను.

శాఖ నిజామాబాదుజిల్లా యాదవ సంఘమునకు ఎన్నుకొనబడిన కార్యనిర్వాహకవర్గ సభ్యుల వివరాలు:

కె. రాజారాం అధ్యక్షులు, ఆర్. భూమయ్య, కె. నందకిశోర్ ఉపాధ్యక్షులు, జి. గంగారాం, ఎస్. అగమయ్య కార్యదర్శులు, ఎన్. మల్లయ్య సహాయ కార్యదర్శి, వొగ్గు ధర్మపురి కోశాధ్యక్షులు. కార్యవర్గ సభ్యులు: గిర్లలక్ష్మయ్య, గడ్డంశిద్దన్న, బి. నారాయణ, యెల్పులగంగారాం, నళ్ళా రాజయ్య, యర్రం దుర్గయ్య, ఆర్. రాజమల్లయ్య, జక్కుల శ్రీనివాసులు, వాయిని రాజమల్లయ్య, కె. రాజన్న, బి.గంగారాం "అంబెం", బాలయ్య పటేల్ బోధన్, భూమయ్య పటేల్ బాన్సువాడ, ఇందూరి అశన్న, కోడె రాగయ్య, జి. రామయ్యవడ్లూరు, దేవగబోయినముత్తయ్య అడ్డూరి చిన్న మల్లయ్య ఆర్మూరు.

రూర్కేలాకు కేటాయించబడిన డబ్బు

ఇతర ప్రాజెక్టులకై వినియోగించే సంకల్పం

బోన్, ఫిబ్ర 1

రూర్కేలా ఉక్కు కర్మాగారానికై పశ్చిమ జర్మనీ మంజూరు చేసిన ధనాన్ని మరికొన్ని ప్రాజెక్టులకై వాడుకొనడానికి ఇండియా - పశ్చిమ జర్మనీల మధ్య సంప్రదింపులు జరుగగలవు. రూర్కేలాకు ప్రత్యేకించబడిన 120 మిలియన్ మార్కులను భారత ప్రభుత్వం ఇతర ప్రాజెక్టులకై వినియోగించుకొనదలుస్తున్నది.

లారీ బోల్తాపడి 7 గురి మరణం

మంచిర్యాల, ఫిబ్రవరి 1

లక్సెట్‌పేట తాలూకా జన్నారం సమీపంలో లారీనెం. 6009డబ్ల్యు ఎస్. పి. బోల్తాపడి ఏడుగురు మరణించారు. ఈ రోడ్డుగుండా ఎక్కువగా బొంగుతో నింపిన లారీలు నాగజ్ నగర్‌కు మరియు నరకులు నింపిన లారీలు తిరుగుతూ వుంటాయి. లారీల మీద ప్రయాణికులను కూర్చుండబెట్టుకోవటం హమాలీలను వెంట తీసుకు పోవడం అతి వేగంగా ప్రయాణం చేస్తూ వుండటం జరుగుతుంది. ఇదివరలో అనేక ప్రమాదాలు జరిగాయి. ఇకనైన ప్రభుత్వం ప్రయాణికులను హమాలీలను ఎక్కించుకొనకుండాను, పరిమితికి మించిన వేగముతో లారీలు పోకుండాను తగిన కట్టుబాట్లు చేసి, ప్రమాదాలను అరికట్టనిచో రద్దీగల యీ మార్గంలో యింకా ప్రమాదాలకు గురికావలసి వస్తుందని ప్రజలు భీతిచెందుచున్నారు.

(స్వ.వి.)

నగర వార్త

పోలీసు క్రీడోత్సవాల సందర్భంగా రాకపోకల ఏర్పాట్లు

అఖిలభారత పోలీసు క్రీడోత్సవాల సందర్భంగా భారత ప్రధాన మంత్రి హైద్రాబాదులోని గోపామహల్ పోలీసు స్టేడియంకు విచ్చేయు సందర్భములో జనసమ్మర్దం ఏర్పడి రాకపోకలకు ప్రతిబంధకం ఏర్పడకుండా ఉండే నిమిత్తం 1961 ఫిబ్రవరి 4 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలనుంచి, సాయంత్రం 5 గంటలవరకు స్టేడియం ప్రాంతములో దిగువ తెలిపిన రాకపోకల ఏర్పాట్లు అమలుజరుగుతాయని హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాల పోలీసు కమిషనరు ప్రకటిస్తున్నారు:-

చార్మినార్‌నుంచి గోపామహల్ వైపునకు వచ్చే శకటాలన్నీ, చార్మినార్ "టి" జంక్షన్‌వద్ద నాంపల్లి, ఆగాపురాల వైపులకు మళ్ళింపబడతాయి.

బేగం బజారునుంచి మొజంజాహీ మార్కెటువైపునకు వచ్చే శకటాలన్నీ కూడా తోప్‌ఖాన మసీదుకుఎదురుగా వున్న ట్రాఫిక్ ఐలండ్‌వద్ద తోప్‌ఖాన రోడ్డుకు మళ్ళింపబడతాయి.

విండ్‌స్క్రీన్ ప్యాసులున్న ఆహూతులు బారాదరీగేటుగుండా, ఇతరులు నూతనముగా నిర్మించిన గేటులగుండా స్టేడియంకు చేరుకుంటారు.

ప్యాసులున్న కార్లేవీ బేగంబజారు గేటుగుండా రానివ్వబడవు.

ఉత్సవాలకువచ్చే పెద్దశకటాలన్నీ బేగంబజారు గేటుగుండా స్టేడియంకు చేరుకుంటాయి.

తమకారు ప్యాసులను విండ్‌స్క్రీన్లపై అంటించవలసిందిగా ఆహూతులకు విజ్ఞప్తి చేయబడుతున్నది.

పైన పేర్కొన్న ఏర్పాట్లు, ఉత్సవాల ముగింపు దినంసందర్భంగా ఫిబ్రవరి 7 వతేదీనకూడ సాయంత్రం 3-45 గంటలనుంచి రాత్రి 7-45గంటలవరకు అమలువరచబడుతాయి.

మలక్‌పేట హరిజన కాలనీ

మలక్‌పేట హరిజన కాలనీలో రిపబ్లిక్ దినోత్సవాలను జయప్రదముగా అక్కడి హరిజనులు జరుపుకున్నారు. ఈ సందర్భములో శ్రీ టి. రామారావు ఎం. ఎల్. ఎ తెండా ప్రతిష్ఠాపన చేశారు. అక్కడయుండు బీద హరిజనులు అందరు కలిలి జనగణమన పాడారు. ఈ యొక్క తెండా ప్రతిష్ఠాపనకు యెక్కువగా శ్రద్ధతో పని చేసిన కాలనీ ప్రెసిడెంటు జి. రామచందర్ ప్రార్థనలతో కార్యక్రమం ముగిసింది.

విద్యార్థుల వార్షిక సంచిక

అన్వర్ ఉల్-ఉలేమా వాడియ్య (సాయంకాల) కళాశాల విద్యార్థులు, జనాబ్ హాబీబుర్ రహమాన్ రబ్బానీ సంపాదకత్వాన ఈ వెనింగ్ స్టార్ పేరిట సంస్థ వార్షిక సంచికను త్వరలో విడుదల చేస్తారని ప్రొఫెసర్ వయ్యద్ ఆలీఅక్బర్ దానికి పోషకులని తెలుస్తున్నది.

రాకెట్ బ్రాండ్
మైదా
అన్ని బేకరీలకు అగ్రశ్రేష్ఠమైనది.
SABA.

= పాకేజీస్ వ్యాపారాలు. =

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, ఫిబ్రవరి 1
(క్వింటల్ ధరలు)

వానకరాంలు	52-00 54-00
గర్కులు	49-00 50-00
పాలకుంలు	52-00 54-00
24 సంబర్లు	66-50 67-00
బంగారుతీగెలు	64-50 67-00
గుజ్జలు	54 00 55-50
గొట్టెబియ్యం	47-00 48-00
కుసుమబియ్యం	58-00 58-50
దొడ్డుబియ్యం	51-00 52-50
పెంబర్లు కొ॥	53-50 56-00
పాంబర్లు	64-50 66-50
కొత్త పాంబర్లు	57-00 62-00
మాకలు	32-00 48-00
వరంగల్ సాం. పా॥	73-00 78-50
బన్సీ గోధుమలు	51-00 58-00
కుస్మలు	61-00-64-00
కందులు పెద్దవి	87-45 89-50
కందులు చిన్నవి	32 00 85-00
మినుములు	50-00 53-50
పెసలు	44-00 46-00
బెల్లం కొ॥	29-00 33-00
పెసళ్ళు కొ॥	50-00 53-00
తెల్లజొన్నలు	43-00 46-00
పచ్చ జొన్నలు	30-00 32-50
మిరపకాయలు	80-00 180-00
పసుపు	98-00 104-00
ఉల్లిగడ్డ కొ॥	18-00 24-00
చిరకపండు కొ॥	50-00 80-00
నల్ల పులవలు	31-00 32-00
తెల్లనువ్వులు	128-00 138-00
పద్దలు	40-00 41-75
పెద్ద కందిపప్పు	58-00 60-00
చిన్న కందిపప్పు	48-00 50-00
పెసరపప్పు	58-00 60-00
పెసరపప్పు	64-00 66-00
మినుపపప్పు	64-00 65-00
అముదాలు	63-00 65-25
లంకపిండి	40-00 41-50
ఇలాతిచాన చి॥ కి॥	75-00 80-00
యెర్రనువ్వులు	127-00 130-00
యెర్ర బొబ్బర్లు	49-50 51-00
అల్లం	
యెల్లిగడ్డ	84-00 50-00
పల్కునూనె	197-50
ధనియాలు	77-00 86-00
పల్లిశాయలు	64-00 67-00
శర్కరితీగోదుమలు	
లంకపప్పులు	89-00
యెర్రగోధుమలు	42-00 46-00
ఆలుగడ్డ	
పత్తిగింజలు	

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టనవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

చెన్నూరుతాలూకా గీతపారిశ్రామిక సంఘఎన్నికలు

మంచిర్యాల, ఫిబ్ర 1

25-1-61న చెన్నూరుతాలూకా గీతపారిశ్రామికసంఘ సర్వసభ్యసమావేశము శ్రీ రామగౌడ్ జిల్లాసభ్యులు గారి అధ్యక్షత

మేలురకపు పిండికొరకు
రాకెట్ బ్రాండ్‌నే
ఏకగ్రీవముగా ఎంపిక చేయుచున్నారు.
[SABA]

రేపే ఫిబ్రవరి 3 శుక్రవారం విడుదల
పంచదీప్ చిత్రాల్ వారి
* ఆంచల్ * (హింది)

అశోక్‌కుమార్, నిరూపరాయ్, నందా, సుధేష్,కుమార్, లలితాపావర్
విశ్వాణం వి దర్శకత్వం: వసంత్‌జొగ్లేకర్. కథ: సుమతిజొగ్లేకర్. సంగీతం: సి. రామచంద్ర.
రాయల్ హైదరాబాదు. శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-30, 6-30, 9-30 గం॥
మనోహర్ సికింద్రాబాదు. శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

8వ సంయుక్త వారము
ఎ. వి. ఎమ్స్. సాంఘికచిత్రము

బింద్యా
(హింది)
శా॥ బాలరాజ్ సహోని,పద్మిని, జగ్‌దీప్, డేవిడ్,విజయచౌదరి ఓంప్రకాశ్, మినోముంశాజ్.
ప్రభాత్ హైదరాబాద్.
3 ఆటలు: 3-45, 6-15, 9-30.
అలంకార్ సికింద్రాబాద్.
2 ఆటలు: 6-15, 9-30
(Bahar) —కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

8వ సంయుక్త వారము
అన్నపూర్ణా వారి

వెలుగునీడలు
(తెలుగు)
నాగేశ్వరరావు, రేలంగి, రంగారావు, సావిత్రి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య.
దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్
ఆటలు: 6-00, మరియు 9-30 గం॥
(Nima) —నవయుగ రిలీజ్.

16వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్సు వారి
కనకదుర్గ పూజా మహిమ
రీగల్ టాకీస్ - భైరతాబాద్
మరియు భవానీ టాకీస్ - భువనగిరి.
8 వ వారము
ప్రభాత్-నిజామాబాద్. కృష్ణా-సూర్యాపేట్.
రేపటి నుండి: తీరందాజ్ - సిర్పూర్
—పూర్ణా విడుదల.

రేపు మ్యాటినీతో ప్రారంభం!
హోమివాడియా సమర్పించు:
జింబో నగర ప్రవేశం
శా॥ చిత్రా, ఆజాద్, భగ్‌వాన్, పెడ్రో.
లిబర్టి బషీర్ బాగ్. ప్రకాశ్ మంగల్ హాట్.
ఆటలు: 3-30, 6-30 మరియు 9-45.
(Nima) చిత్రా విడుదల.

గతాన్ని స్మరిస్తూ భవిష్యత్తును యోచించాలి

కాంగ్రెస్ వజ్రోత్సవాలకు శ్రీ సంజీవరెడ్డి సందేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

పాత విజయాలను గర్వంతో స్మరించుకొనుటతో తృప్తిపడక భవిష్యత్తులో నిర్వహించవలసిన బృహత్తర బాధ్యతలతో కూడిన కార్యక్రమాల కృషిని ఈ వజ్రోత్సవాల వారంలో ఒక సారి గుర్తుకు తెచ్చుకోవటం అందరికి అవసరం అని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి సందేశంలో ఉద్బోధించారు.

వజ్రోత్సవాల సందర్భంలో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి యిచ్చిన సందేశంలో యిలా పేర్కొన్నారు.

నాడు దేశ స్వాతంత్ర్యమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని కాంగ్రెసు సాగించిన అనేక ప్రజోద్యమాలలో, పవిత్రమైన ఆశయాలతో దేశంలో కొత్త గమ్యస్థానాలను వెలకొల్పాలని ఆకాంక్షతో పోరెన్నికగన్న పురుషులు, స్త్రీలు అనే భేదం లేకుండా అందరూ దేశంకోసం ముందుకువచ్చి కృషిచేశారు. ఆ ఆశయాలను పరిశీలిస్తే వారు దేశంలో రాజకీయ, సాంఘిక దృక్పథాలలో ఐక్యతా స్వాతంత్ర్యాలతో కూడిన ప్రజా స్వామ్య ప్రభుత్వ స్థాపన, దేశంలో నిరుద్యోగ, అవిద్య దారిద్ర్య నిర్మూలన కాంగ్రెసు అధ్వర్యాన రాజకీయ ప్రజలకు స్వాతంత్ర్యం లభించాలని ఆశించారు. దానికి తగినట్లుగా ఆ త్యాగధనులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశంకోసం ధారపోశారనటంలో విడ్డూరమేమీ లేదు, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మిగిలిన వాటి కొరకు కృషి సాగుతూనే వున్నది.

రెండు పంచవర్ష ప్రణాళికల కాలంలో మనం దేశాభ్యున్నతికై మంచి పునాదులనే వేయకలిగాం. రాబోవు ప్రణాళికల కాలంలో ప్రజల పరస్పర సహకారంతో ఆ పునాదులపై కొత్తసమాజాన్ని నవ్య పంథాలో నిర్మించుకోవలసి వుంది.

భారత జాతీయ కాంగ్రెస్ వజ్రోత్సవాలు రాష్ట్రంలో వాడవాడల ఆయా కాంగ్రెస్ శాఖల యాజమాన్యాన ప్రారంభమైనాయి. ఈ ఉత్సవాల సందర్భంలో వారం రోజుల పాటు సభలు, సమావేశాలు జరుపుటకు వానిలో కాంగ్రెస్ జరిపిన కృషి, భవిష్యత్ కార్యక్రమం వివరించటానికి కాంగ్రెస్ వాదులు పూనుకొన్నారు.

అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం గత డిసెంబరు 17,18 తేదీలలో సమావేశమై వారంరోజులపాటు వజ్రోత్సవాలను జరుపవలసిందని, దానికి అవసరమైన కార్యక్రమాన్ని రూపొందించవలసిందని రాష్ట్ర సంఘాలకు విజ్ఞప్తి చేసింది.

మొన్న రాత్రి గాంధీభవన్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యాలయ భాగం మనోహరంగా దీపాలతో అలంకరించబడింది.

'బేసిక్ విద్య' పరీక్షల వివరాలు

తెలంగాణ ప్రాంతంలో

హైదరాబాదు, ఫిబ్రవరి 1

సంవత్సర కాలంలో కోర్సు పూర్తి చేయు సెకండరీగ్రేడ్, ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ ట్రెయినింగ్‌ల పరీక్షలు (తెలంగాణాకు సంబంధించినంతవరకు) ఏప్రిల్ 14నుంచి ప్రారంభమవుతాయి.

ఒక సంవత్సరంలో పూర్తిఅయ్యే నాన్ బేసిక్ ఉపాధ్యాయుల సర్టిఫికెటు పరీక్షలు, ప్రాక్టికల్స్ మార్చి 20, 21 తేదీలలోను థియరీ పరీక్షలు ఏప్రిల్ 10 నుంచి 17 వరకు జరుపబడుతాయి. ఒకసంవత్సరంలో శిక్షణ పూర్తిఅయ్యే ఫిజికల్ ఎడ్యుకేషన్ శిక్షణకుచెందిన హయ్యర్ సర్టిఫికెటు పరీక్షలు ఏప్రిల్ 8న థియరీ పరీక్షలు మరో రోజున జరుగుతాయి.

తెలంగాణా ప్రాంతానికి చెందిన స్కూళ్ళ జూనియర్ ఇన్సుపెక్టర్ల పరీక్ష సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 4, 5 తేదీలలో జరుగుతాయి.

పూర్వ హైదరాబాదురాష్ట్రంలోని స్థానభ్రష్టులయిన ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రాంతీయ భాషల థియరీ పరీక్షలు ఏప్రిల్ 4న మౌఖిక పరీక్ష మరుగోజున నిర్వహించబడుతాయని చెప్పబడుచున్నది.

భూగర్భ పరిశోధకశాఖ కార్యకలాపాలు

1959-60వ సంవత్సరపు సమీక్ష

న్యూఢిల్లీ, ఫిబ్ర 1

1959-60 వ సంవత్సరంలో భారత భూగర్భ పరిశోధకశాఖ దేశంలో బొగ్గు, రాగి, జిప్సం, నున్నపురాయి, క్రోమైట్, మాగ్నసైట్, సీస-తుత్తు వాగం గనుల అన్వేషణ కార్యక్రమాలు నిర్వహించింది. దేశంలో అనేక ప్రాంతాలలో ఖనిజ సంపదకు సంబంధించిన పటాలు తయారు చేసింది.

1959-60 వ సంవత్సరపు భారత భూగర్భ పరిశోధకశాఖ కార్యకలాపాల సమీక్షలో పైవిషయాలు పేర్కొనబడ్డాయి.

సమీక్షాకాలంలో మూడు ప్రాంతీయ (ఉత్తర,తూర్పు,దక్షిణ) శాఖలు యేర్పాటుచేయబడ్డాయి. తూర్పుప్రాంతీయశాఖ: అండమాన్ - నికోబార్ దీవులు,అస్సాం, బీహారు, మణిపూర్, ఈశాన్య సరిహద్దు ప్రాంతం, ఒరిస్సా, త్రిపురా, పశ్చిమ బెంగాలు. ఉత్తర ప్రాంతీయశాఖ: ఢిల్లీ, జమ్ము-కాశ్మీరు, హిమాచల ప్రదేశ్, పంజాబు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్. దక్షిణ ప్రాంతీయశాఖ: ఆంధ్రప్రదేశ్, బొంబాయి, కేరళ, మధ్యప్రదేశ్, మదరాసు, మైసూరు, పుదుచ్చేరి.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, బొంబాయి, హిమాచలప్రదేశ్, కేరళ జమ్ము-కాశ్మీరు, మధ్యప్రదేశ్, మదరాసు, మైసూరు, ఈశాన్య సరిహద్దు ప్రాంతం, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాలు రాష్ట్రాలలో మొత్తం 18,472 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో 1 అంగుళం-1 మైలు స్కేలులో ఖనిజ పటాలు తయారుచేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్, అండమాన్ దీవులు, బీహారు, బొంబాయి, మధ్యప్రదేశ్, మదరాసు, మణిపూర్, మైసూరు, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో కొన్ని భాగాలలో 2584 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో ఖనిజ పటాలు పూర్తి వివరాలతో పెద్ద స్కేలులో సమీక్షాకాలంలో తయారయ్యాయి.

ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణివద్ద బొగ్గుగనుల అన్వేషణలూ, గనిగిరి మనిపేట, అగ్నిగుండలవద్ద రాగి గనుల అన్వేషణలూ, రామ్‌గిరివద్ద బంగారు గనుల అన్వేషణలూ జరిగాయి.

సమీక్షాకాలంలో దేశవ్యాప్తంగా భూగర్భ జలపరిశోధనలు కూడా కొనసాగించబడ్డాయి. ఆంధ్ర, బీహారు, బొంబాయి, జమ్ము-కాశ్మీరు, మధ్యప్రదేశ్, మదరాసు, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో యీ పరిశోధనలు సాగాయి.

వివిధ భారత విశ్వవిద్యాలయాలకు చెందిన పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు తర్ఫీదు యిచ్చే కొత్త పథకం సమీక్షాకాలంలో ప్రారంభించబడింది. భూగర్భ పటాల తయారీ పద్ధతులలో మొత్తం 72 మంది పట్టభద్రులకు తర్ఫీదు నిచ్చారు.

'తెలుగుసీమ'

గుంటూరునుంచి కొత్త వారపత్రిక

గుంటూరు, ఫిబ్ర 1

"తెలుగుసీమ" వారపత్రికకు శ్రీ కె. వి. పున్నారావు ఎడిటర్,ప్రింటర్‌గా గుంటూరుజిల్లా మేజిస్ట్రేటు వద్ద గతనెల 19న డిక్లరేషన్ దాఖలు చేశారని తెలుస్తున్నది.

పత్రికను తెలుగు ఉగాది నాడు గుంటూరునుంచి విడుదల చేయుటకు ఆయన యేర్పాట్లుచేస్తున్నట్లుభావించబడుచున్నది.

శ్రీ పున్నారావు గతంలో గుంటూరునుంచి ప్రచురించబడే గుంటూరు పత్రికకు అసిస్టెంటు ఎడిటర్‌గా వ్యవహరించారు.

కావలెను
పోస్టల్- రైల్వే టెలిగ్రాఫ్, సిగ్నలింగ్, వైర్లెస్, టెలిఫోన్ ఆపరేటర్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ కోర్సులలో శిక్షణ పొందుటకు పురుషులు, స్త్రీలు కావలెను. అర్హతలు: హెచ్.ఎస్.సి. లేదా ఎస్. ఎస్. ఎల్. సి, ప్యాసైనా నరే లేక తప్పినవారైనా నరే.
ప్రిన్సిపాల్, భారత్ టెక్నికల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్
తిలక్‌రోడ్, హైదరాబాద్.
చిరునామాకు 88 న. పైసల స్టాంపుతోపాటు దరఖాస్తుపంపండి.
(Excellent)

గ్రామవార్తలు

నూతన పాఠశాల భవన ప్రారంభోత్సవము

వంకమామిడి, ఫిబ్ర 1

వంకమామిడి గ్రామంలో నూతన పాఠశాల భవనమునకు శ్రీ గుమ్మి అనంతరెడ్డి (పంచాయతి సమితి అధ్యక్షులు) గత 27 న ప్రారంభోత్సవం చేశారు. శ్రీ అనంతరెడ్డి తమ ఉపన్యాసములో ప్రజలు తమ బాధ్యతలను నెరింగి ఐకమత్యంతో కృషిసల్పిన గ్రామముఅభివృద్ధికి వచ్చునని రి. శ్రీ మహమూద్ అలి కూడా ఉపన్యాసమిచ్చిరి. శ్రీ బి. లక్ష్మారెడ్డి(ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు - చౌటుప్పల) పాఠశాల అభివృద్ధికి ప్రజలు, ఉపాధ్యాయులు కృషి సల్పాలి అన్నారు. సర్పంచు శ్రీ రామ్‌రావు కూడా ప్రసంగించారు. శ్రీ లక్ష్మీనర్సయ్య కృతజ్ఞతలు సమర్పించిరి.

యల్లారెడ్డిగూడ గ్రామ పంచాయతి

యల్లారెడ్డిగూడెం, ఫిబ్ర 1

26వ తేదీన గ్రామపంచాయతిలోర్డు వారు విద్యార్థులు మండల గ్రామ కాంగ్రెసువారలుకలిసి జాజభజంత్రీలతో జాతీయపతాకాలతో గొప్ప ఊరేగింపులు జరిపి పాఠశాలవద్ద ప్ర. ఉ. శ్రీ రాజరత్నంగారు పంచాయతికార్యాలయంవద్ద శ్రీ జి. నారాయణరావు అధ్యక్షులుగారు మండల కాంగ్రెసు ఆఫీసువద్ద శ్రీ ఆర్. శంకర్ రెడ్డి అధ్యక్షులుజండాలనుఎగురవేసిరి. తదుపరి శ్రీ కృష్ణమాచారిగారు స్వాతంత్ర్యము తర్వాత సాధించినవిషయాలు విద్యాభివృద్ధి గూర్చి ప్రజలకు బోధించిరి.

చర్కుఘట్టు గ్రామంలో ఈరోజు ఉదయం 7 గంటలకు గ్రామ పంచాయతి పెద్దలు కాంగ్రెసువారలు జాజభజంత్రీలతో విద్యార్థులతో గొప్ప ఊరేగింపుజరిపిరి. పదుసగా అంబరుచరభా. కేంద్రంవద్ద అధికారి పంచాయతి కార్యాలయం వద్ద శ్రీ లింగారెడ్డి అధ్యక్షులు గ్రామ కాంగ్రెసు కార్యాలయం వద్ద శ్రీ ఆర్. రామకృష్ణారెడ్డి అధ్యక్షులు పాఠశాల వద్ద ప్ర. ఉ. శ్రీ బ్రహ్మయ్యగారలుజండాలను ఎగురవేసిరి. తదుపరి యల్లారెడ్డిగూడ మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీశంకర్ రెడ్డిగారు కాంగ్రెస్ కార్యాలయానికి ప్రారంభోత్సవము చేసిరి.

శ్రీ సాయిబాబా దేవాలయం

వరంగల్, ఫిబ్ర 1

వరంగల్ రైల్వే స్టేషన్ సమీపమున (శివానగరం), ఖమ్మంరోడ్ పక్కన, దక్షిణభాగంలోఉన్న ఖాళీ స్థలము శ్రీవైద్యరాజ్ కాకర్ల వెంకట నర్సయ్యసికింద్రాబాదుగారిది. దానిలో పన్నెండు వందల చదరపు గజముల స్థలమును శ్రీవారు శ్రీ సాయిబాబా దేవాలయము, ధర్మశాల, విద్యాలయము, ఔషధాలయముల నిర్మించుటకు శాశ్వతముగా ధర్మముగా నొసంగినారు.

శ్రీకార్యరిచామ పంచవర్ష మాఘ శుద్ధ త్రయోదశి ఆదివారం రోజున శ్రీ డా॥ ఎస్. ఎస్. మల్లేశ్వర్ ఆర్.ఎమ్.పి. కరీమాబాదు, వరంగల్ గారి అమృతహస్తములచే స్థాపనా పూజామహోత్సవము జరుపబడినది. ఈ స్థాపనా పూజామహోత్సవములో శ్రీ సాయిబాబా దేవాలయ నిర్మాణ దీక్షాపరుడు దేవర్నెట్టిఅంజయ్య, ఎన్. ఆనిఫ్ తారాపూర్జీ, పసులాదిమల్లయ్య, పోతని నారాయణ పాల్గొనినారు.

శ్రీ సాయిబాబా ద్వారకమాయి మందిరము భాస్కర హోమ, ధూమ కుండలి, స్థల ఆవరణ ప్రాకారము మరియు గేట్ నిర్మాణమును ప్రారంభించుటకు శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీవారిచే నిర్ణయింపబడినది.

గ్రామసహాయక శిక్షణశిబిరము

(మా. వి.)

నిజామాబాదు, ఫిబ్ర 1

ముత్తకుంట గ్రామములో గ్రామ సహాయక శిక్షణశిబిరము మూడురోజులు జరిగినది. లంబాడిహనుమానాయక్ ప్రారంభోత్సవము చేసిరి. పంచాయతి సమితి అధ్యక్షులైన నర్సింగ్‌రావు గారు పంచాయతిసంఘాలచేగ్రామములను బాగుచేయుటకు ప్రభుత్వము పూనుకొన్నదనిరి శ్రీ జైపాల్ కిషన్ బి.డి.ఓ.గారు కూడ ఉపన్యసించిరి. వ్యవసాయము, సహాయకసంఘాలు పశుసంవర్ధనగురించిమాట్లాడిరి.

ఒలంపి పతాకోత్సవ వారము

(మా. వి.)

నిజామాబాద్, ఫిబ్ర 1

నిజామాబాదు ఒలంపిక్ పతాకోత్సవవారము 8 నుండి 15వ ఫిబ్రవరి వరకు జరుపుటకు నిశ్చయించినారు. శ్రీ ఎ. కిషన్‌దాసు ఒలంపిక్ సంఘ అధ్యక్షులు హైద్రాబాద్‌లో జరుగబోవు ఒలంపిక్స్ సమావేశములో పాల్గొనుచున్నారు.

దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులు పాల్గొనాలి

డా॥ అయ్యదేవరవారి ఉద్బోధ

హైదరాబాదు, ఫిబ్ర 1

విద్యార్థులు దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలోపాల్గొనాలని రాష్ట్ర విధానసభ అధ్యక్షులు పద్మభూషణ డా. అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు ఉద్బోధించారు.

డా. కాళేశ్వరరావు గతనెల29న వై. యం. బి. ఎస్. లో జరిగిన హైదరాబాదు విద్యార్థుల ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ యింకా విద్యాబోధనకు మాతృభాషఅనువైనదని, దానిద్వారా విద్య నేర్పాలని సూచించారు.

రాష్ట్ర విద్యార్థుల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు సభలకు అధ్యక్షత వహించారు. శ్రీ పి. నాగేశ్వరరావు నివేదికనందజేశారు. ఉపరాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్, విధానపరిషత్తు అధ్యక్షులు పద్మభూషణ మాడపాటి హనుమంతరావు ప్రభృతులు సభ దిగ్విజయం కావాలని పంపిన శుభాకాంక్షలు సభలో చదువబడినవి.

విద్యార్థులలో క్రమశిక్షణ లోపించటం విద్యావిధానంలో ఉన్న లోటుపాట్లు వల్లనేనని పేర్కొంటూ వాటిని సవరించాలని సభలో తీర్మానం చేయబడింది.

ప్రాతిపదిక విద్యా సప్తాహం

సంగారెడ్డిలో

సంగారెడ్డి, ఫిబ్ర 1

మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోపాలకృష్ణరావు ఇక్కడ ప్రాతిపదికవిద్యా వారోత్సవాలను ప్రారంభించారు. ప్రాతిపదికవిద్య శిక్షణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఇమామ్ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఉత్సవాల సందర్భంలో ప్రభు మందిర్‌లో శాసనసభ్యుడు శ్రీ కె. కృష్ణమాచారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

ప్రాతిపదిక విద్యకు సంబంధించిన అంశాలపై చర్చా గోష్ఠి సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలతో పాటు జూనియర్ బేసిక్ స్కూల్ ఆధ్వర్యాన ఎగ్జిబిషన్ వారంరోజుల పాటు నిర్వహించబడినవి. సాంస్కృతిక క్రీడా పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేయబడింది.

అమరజీవి మహాత్మాగాంధీ వర్ధంతి

మంచిర్యాల, ఫిబ్ర 1

30వ తేదీ సాయంకాలం 4 గంటలకు గాంధీవర్ధంతి మండలకాంగ్రెస్ కమిటీ కార్యాలయములో జరుపబడెను. బాపూజీకి ప్రియమైన భజన గానముభగవద్గీత ఖురాన్ పఠనజరుపబడెను రెండునిముషములుమౌనధారణానంతరము శ్రీ గుండారాములుగారు మండలకాంగ్రెస్ కార్యదర్శి మహాత్మాగాంధీ జీవితాశయముల గూర్చి పుపన్యసించిరి. తదితరుల ఉపన్యాసాలనంతరము కృతజ్ఞతలతో సమావేశము ముగింపబడెను.

మంచిర్యాల సిమెంట్ వర్క్సు ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం సమావేశమై అఖిలభారత ఎ.సి.సి. వర్కర్ల యొక్క మొత్తం యూనియన్‌ల సమావేశము మంచిర్యాలలో 17, 18 ఫిబ్రవరి తేదీలలో జరిపించుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. యీసమావేశానికి హెచ్.ఎం.త్రివేదిని ఆహ్వానిస్తున్నారు.

జడ్జీల రిటైరింగు వయస్సు

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.పి. సిన్హా విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్ర 1

న్యాయమూర్తులు రిటైర్ కావలసిన వయస్సును నిర్ణయించడంలో భారత రాజ్యాంగ రచన కావించిన వారు గొప్ప పొరపాటు చేశారని యీ వేళ తన 68వ జన్మదినోత్సవ సభలో భారతప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా విమర్శించారు. రాజ్యాంగములో చాలా మంచి విషయాలు సమకూర్చారు. అయితే అందరు తెలివిమంతులవలెనే రాజ్యాంగ రచయితలుకూడా మన రాజ్యాంగములో ఎన్నో విషయాలు ఇమిడ్చారన్నారు.

చాలామంది ప్రధాన న్యాయమూర్తులు రాజ్యాంగము ప్రకారము రిటైరు కావలసి ఉన్నప్పటికీ వారింకా ఆపదవుల్లో ఉండవలసినవారేనని శ్రీ సిన్హా ప్రస్తావించి అస్సాం ఛీఫ్ జస్టిస్‌ను మద్రాసు ఛీఫ్ జస్టిస్ శ్రీ రాజమన్నారును పేర్కొన్నారు.

రాజ్యాంగము ప్రకారము సుప్రీం కోర్టు జడ్జీలు 65 వ సంవత్సరాన, హైకోర్టు జడ్జీలు 60వ సంవత్సరాన రిటైరు కావాల్సి ఉంది.

నిజామాబాదు మున్సిపాల్టీ

ప్రభుత్వ ఋణము మంజూరు

(మా. వి.)

నిజామాబాదు, ఫిబ్రవరి 1

నిజామాబాదు మున్సిపాల్టీకి ప్రభుత్వము లక్ష ఇరువైవేల రూపాయలు మంజూరుచేసినది. ఈ డబ్బును డ్రాంబరుతోడ్లు కేయుటకు ఖర్చుచేయగలమని మున్సిపాల్టీ కమీషనరైన హామిద్ హుస్సేన్ గారు మా విలేఖరికి తెల్యచేసిరి మరియు ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఆక్ట్రాయిక్ పన్ను అమలులో నికి రాగలదనిరి.

ఇన్స్యూరెన్సు కంపెనీ ఉద్యోగులకు శిక్షలు

బొంబాయి, ఫిబ్రవరి 1

ఆనంద్ ఇన్స్యూరెన్సుకంపెనీమేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ చందూలాల్ మెహతా ఈ కంపెనీ యొక్క మరో ఆరుగురు అధికారులకు కంపెనీ డబ్బు దుర్వినియోగం మరియు మోసపుచ్చిన నేరాలకు రెండునుండి మూడు సంవత్సరాలవరకు శిక్షవేయబడినది. బొంబాయిఅడిషనల్ సెషన్స్ జడ్జి వీరిపై తేలిపిన అభియోగాల విచారించినారు. వీరిలోనే ముగ్గురికి రు. 5 వేలవరకు జరిమానా గూడా విధించబడినది.

రాకెట్ బ్రాండ్ గోధుమ ఉత్పత్తి పదార్థములన్నియు



హైద్రాబాద్
రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్,
ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్ (ఆం. ప్ర.) చే తయారు చేయబడుచున్నవి.
ఫోన్: 4774 4675 గ్రామ్: "రోలర్ ఫ్లోర్"
[SABA]

ప్రకటన
కంపెనీ మేనేజింగ్ డైరెక్టరయిన శ్రీ టి. కె. శాముకు గత 7 సంవత్సరములనుండి యింక్రిమెంటు యివ్వనందున వారికి అదనపు ప్రతిఫలము రు. 300/- యిచ్చుటకుగాను 18-8-1960 తేదీన జరిపిన సమావేశములో ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెని (హైదరాబాద్) లిమిటెడ్ బోర్డు వారిచే ప్రతిపాదించనైనదని ఇందు మూలమున తెలియజేయనైనది. అవసరమైన దరఖాస్తును కేంద్ర ప్రభుత్వాదేశమునకై తయారు చేయబడుచున్నదని కంపెనీల చట్టపు 311 సెక్షన్ ప్రకారము, కంపెనీ సభ్యులకు తెలియజేయ బడుచున్నది.

తెండరు నోటీసు
ఈ దిగువ తెలియబరచిన వాటిని సప్లయ్ చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

	అంచనా మొత్తము
1. కుష్ఠుగృహమునకు ఆహార పదార్థములు, వంటచెరకు, బొగ్గులు.	రు. 85,000/-
2. సి. డ్లు. సి. కు ఆహార పదార్థములు వంట చెరకు, బొగ్గులు.	రు. 4,000/-

అన్నిరేట్లు సేల్సుటాక్సుతో కలిపి యుండవలెను. టెండరు వివిధ అంశములకు నామూనాలతో వ్యష్టిగాను లేక సమష్టిగాను పంపవచ్చును. కోరబడిన డిపాజిట్ పైకము 2 శాతము రేటు చొప్పున స్టేట్ బ్యాంకు ఆఫ్ హైద్రాబాదు, సిటీబ్రాంచీలో చెల్లించవలెను. డిపాజిట్ పైకము చెల్లించిన రసీదు టెండరు వెంట జతపరచి అట్టి టెండరును దిగువ సంతకము చేసిన వారికి 18-2-1951సా॥ 1-0గం॥ లోపున అందునట్లుపంపుచు. కవరుపైన "1961-62 సం॥ ఆరోగ్య వస్తువులకు టెండరు" అని పేర్కొనవలెను. పేర్కొనబడిన తేది, సమయము తరువాత వచ్చిన టెండర్లు అంగీకరించబడవు. పరిమాణములు, మేలురకముల గురించిన వివరములు మరియు నిర్ణీత దరఖాస్తుఫారములను, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయము (ఆరోగ్యశాఖ) యందు పనిరోజులలో ఉ॥ 11-0 నుండి సా॥ 5-0 గం॥ మధ్య పొంద వచ్చును.
కమీషనర్

ఇండియన్ స్టయిల్ కుస్తీలు!
ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గామా ఫహిల్వాన్ శిష్యులు:
అక్రమ్, హాస్సు మరియు అమీన్ పాకిస్తాన్ యోధుల మల్లయుద్ధ ప్రదర్శనము దర్శించండి!
5-2-1961 సా॥ 6-0 గంటలకు.
మెహిదీజంగ్ స్టేడియం, ముషీరాబాద్.

హాస్సు పహిల్వాన్ (పాకిస్తాన్)	VS.	రామ్ షిరాంబె (కోలాపూర్)
ముస్తకీమ్ పహిల్వాన్ (పాకిస్తాన్)	VS.	తులసీరామ్ పహిల్వాన్ (రంగీన్ తాలిమ్, బేగంబజార్)
సల్లావుద్దీన్ పహిల్వాన్ (పాకిస్తాన్)	VS.	విష్ణు ఆర్వేపహిల్వాన్ (బొంబాయి)
ఘోటా హామీదా పహిల్వాన్ (పాకిస్తాన్)	VS.	మహ్మద్ సిద్దిక్ పహిల్వాన్ (గోలకొండ)

మరియు అద్భుతమైన అనేక పోటీలు గలవు.
రేట్లు: రు. 10-00, 5-00 2-50 మరియు 1-25.
హాస్సు పహిల్వాన్, పాకిస్తాన్

Edited Printed and Published by N. Narotham Reddy M.A for the Golkonda Publicaiton Ltd for the Golkonda Printing Press Hyderabad(A. P.)